# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 205 | మంగళవారం 22-7-2025 | పేజీలు : 12 | వెల-3





- వ్యూహరచన కోసం వర్క్‌షాప్‌లు
- మండలాల వారీగా సమన్వయకర్తలు
- ఇప్పటికే అసెంబ్లీ ఇన్‌చార్జిల నియామకం
- గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచారం

2లో

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలను సాధించాలంటే స్థానిక సంస్థల్లో పాగా వేయడం ద్వారానే సాధ్యమవుతుందని భావిస్తున్న బీజేపీ ఆ దిశగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించాలని చూస్తున్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు స్థానిక ఎన్నికలు తొలి మెట్టుగా భావించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నది.

**ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న బండి సంజయ్** కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొంది బండి సంజయ్‌కుమార్ కేంద్రంలో మంత్రి పదవిని చేపట్టారు. కేంద్ర మంత్రిగా తన పార్లమెంట్ స్థానంతోపాటు తన సొంత జిల్లా అయిన కరీంనగర్‌లో మెజార్టీ అసెంబ్లీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా తన సత్తా ఏమిటో నిరూపించుకోవాలని చూస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆయన గ్రామస్థాయి సంస్థాగత నిర్మాణంపై దృష్టిసారించి భారీగా సభ్యత్వాన్ని నమోదు చేయించారు. పన్నా కమిటీలు, బూత్, గ్రామ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి నాయకులతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ



## నకిలీ ఆర్సీలు,ఫేక్ డాక్యుమెంట్లు తయారు

**నలుగురు నిందితులు అరెస్ట్**

**రెండు కార్లు,పలు వస్తువులు స్వాధీనం**

**కె.బాబు ప్రసాద్,కర్నూలు డీఎస్పీ**

2లో

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





## కన్నేస్తే ఖాళీ కావాల్సిందే

**నాడు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్**

**ఐదేళ్లు దందాలు.. దౌర్జన్యాలే**

**ఎన్నికల్లో మద్యం, డబ్బు డంపింగ్**

**నకిలీ మద్యం నిల్వలు**

**లేటరైట్.. అక్రమాలు**

**పేదల ఇళ్ల స్థలాల చదును**

**కేబీకే బయోటెక్‌లో హస్తం**

**లిక్కర్ స్కాంలో జైలుపాలు**

**మిథున్‌రెడ్డి అరాచకాలెన్నెన్నో..**

2లో

వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరాచకాలు, అక్ర మాలకు, దందాలకు లెక్కేలేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్‌గా అధికారం చెలాయించారు. వంతాడ మైనింగ్‌పై కన్నేసి లీజుదారులను బెది రించి వాటాలు కొట్టేశారు. అప్పటి సీఎం జగన్ భారతి సిమెంట్ కంపెనీకి ఇక్కడి నుంచి రిజర్వ్ ఫారెస్ట్‌ను తవ్వేసి మరీ లేటరైట్ పంపించారు. జగన్ కోసం కాకినాడ పోర్టు,కాకినాడ సెజ్ య జమానులను బెదిరించి వాటాలను అరబిందో కంపెనీకి రాయించడం కోసం ఏకంగా బెదిరిం పులకు దిగారు. వందలకోట్ల పేదల ఇళ్ల స్థలాల చదునులో కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడితో కలిపి కోట్లకు కోట్లు కొట్టేశారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం కుంభకోణంలో సంపాదించిన అక్రమ సొమ్మునే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నియోజకవ ర్గాలకు తరలించి టీడీపీని ఓడించడానికి మిథు న్‌రెడ్డి స్కెచ్ అమలుచేశారు.




## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

**గత ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి**

**మహిళలకు వెసులబాటు కలిగించనున్న పథకం**

**నేడు సమీక్ష చేపట్టిన సీఎం చంద్రబాబు**

2లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆగస్టు 15 నుంచి అమలు కానుంది. ఈ పథకంలో భాగంగా మహిళలకు 'జీరో ఫేర్ టిక్కెట్' జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ జీరో ఫేర్ టిక్కెట్‌లో ప్రయాణికుల ప్రయాణ వివరాలు, ఉచిత ప్రయాణం వల్ల వారికి ఆదా అయిన మొత్తం, మరియు ప్రభుత్వం 100 శాతం

## ఏపీలో అభివృద్ధి ఒక్కటే అందరి భాష: లోకేశ్

'భాషతో సంబంధం లేదు. ఆహారపు అలవాట్లు ఎలాంటివైనా ఫర్వాలేదు. పరస్పరం గౌరవం ఇచ్చిపుచ్చుకునేందుకు ఇవేవీ అడ్డుకాదు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకూ ఇవి అవరోధం కాదు' అని మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. 'ఇండియన్ టెక్ అండ్ ఇన్‌ఫ్రా' తన ఎక్స్ ఖాతాలో లోకేశ్ సందేశాన్ని రీపోస్ట్ చేస్తూ... 'ప్రస్తుతం భారతదేశంలోనే కూలెస్ట్ పొలిటీషియన్' అంటూ పోస్టు చేసింది. దీనికి లోకేశ్ ప్రతిస్పందిస్తూ... 'కేవలం నేను మాత్రమే కాదు. తెలుగు ప్రజలంతా ఆహ్లాదాన్ని పంచేవారే. ఏపీలో అభివృద్ధి ఒక్కటే అందరి భాష' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.



## ఏపీలో భారీ వర్షాలు..

ఆంధ్రప్రదేశ్‌లో మరో నాలుగు రోజుల పాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన సూచించారు. రేపు (జులై 22) ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.



# 'స్థానిక' ఎన్నికలపై బీజేపీ ఫోకస్

కార్యక్రమాలను, వాటి ద్వారా లబ్ధి పొందిన ప్రజల వివరాలను గ్రామస్థాయిలో ప్రచారం చేయిస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రజలను కూడగట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలిపించుకోవాలని చూస్తున్నారు.

**నాయకులకు శిక్షణ** కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి సారించి ఇక్కడ ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని చూస్తున్నది. ఈ నేపథ్యంలో మెజార్టీ అసెంబ్లీ స్థానాలను సాధించి తెలంగాణలో అధికారం చేపట్టడానికి అనుకూలమైన వాతావరణం ఉందని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నది. ఉమ్మడి జిల్లాలో ఎక్కువ స్థానాలను సాధించడం ద్వారా ఇప్పటికే కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కుమార్ తన పట్టును నిరూపించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే అసెంబ్లీ స్థానాల వారీగా ఇన్‌చార్జిలను నియమించిన బీజేపీ మండలస్థాయిల్లో కో–ఆర్డినేటర్లను నియమించాలని నిర్ణయించింది. వారి ద్వారా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఉన్న అన్ని కమిటీలను సమన్వయపరిచి పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కృషి చేయాలని చూస్తున్నది. నియోజకవర్గస్థాయిలో పార్టీ వర్క్‌షాపులు నిర్వహించి మండలాల కో–ఆర్డినేటర్లకు, గ్రామ స్థాయి నాయకులకు, అసెంబ్లీ ఇన్‌చార్జిలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

**పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం** కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో జిల్లా ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అన్ని స్థాయిల నేతలు కృషి చేయాలని ఆయన సూచించారు. బీజేపీ ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోనూ బలమైన శక్తిగా అవతరించిందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని, అదే విషయాన్ని మరింత బలంగా మనం ప్రజల్లోకి తీసుకుని పోవాలని ఆయన కార్యకర్తలకు చెప్పారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు, ఆరు గ్యారంటీల వైఫల్యాలను ప్రజల్లో ప్రచారం చేయాలని, అటు కాంగ్రెస్‌ను, ఇటు బీఆర్ఎస్‌ను ప్రజల్లో ఎండగట్టడం ద్వారా మరింత పట్టు సాధించాలని ఆయన సూచించారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో ఆ తర్వాత మండలాల స్థాయిల్లో కూడా సమావేశాలు నిర్వహించి స్థానిక ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలను రచించుకోవాలని నిర్ణయించారు.

**అభ్యర్థుల ఎంపికపై దృష్టి** పార్టీ నాయకత్వం ఇప్పటికే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీలో నిలిపే అభ్యర్థుల గురించి విచారణ ప్రారంభించింది. ఒక్కో స్థానంలో రెండు, మూడు పేర్లను పరిశీలనలోకి తీసుకుని వారిలో విజయావకాశాలు ఉన్న వారిని ఎంపిక చేస్తోందని సమాచారం. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 20 వేల మందికి సైకిళ్ల పంపిణీని చేపట్టారు. నియోజకవర్గాల స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ సైకిళ్ల పంపిణీ చేయడం బీజేపీకి కలిసివచ్చే అంశంగా మారింది.

**యువతను ఓటర్లుగా చేర్చుతూ..** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సైతం యువత బీజేపీవైపు ఆకర్షితులవుతున్నారు. పార్టీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువకులే ఎక్కువ పాల్గొంటున్నారు. దీంతో ఆ పార్టీ నేతలు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరిని ఓటర్లుగా చేర్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థుల్లో అత్యధికులు వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నాటికి కొత్తగా ఓటు హక్కు పొందే అవకాశాలు ఉన్నాయి. ఈ 20 వేల మంది విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులలో మెజార్టీ సభ్యులను బీజేపీ ఓటర్లుగా మార్చుకోవడమే లక్ష్యంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని రాజకీయపక్షాలు విశ్లేషిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సైతం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కొత్తగా చేపట్టడం, వాటికి నిధులు కేటాయించడం, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలను పూర్తిచేయించి ప్రారంభోత్సవాలు చేసేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటించడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. జిల్లాలో అన్ని స్థాయిల్లో బీజేపీ ప్రజాప్రతినిధులను గెలిపించుకోవడం ద్వారా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపును ఖాయం చేయడమే లక్ష్యంగా స్థానిక వ్యూహాన్ని రూపొందించేందుకు బీజేపీ అడుగులు వేస్తుండడం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఆసక్తిగా గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ముక్కోణపు పోటీ ఉంటుందని భావిస్తున్న ఆ నేతలు కూడా తమ తమ పార్టీల కార్యాచరణ కోసం ఎదురుచూస్తున్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

రాయితీని ఇస్తుందనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. దీనివల్ల రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులందరికీ తాము ఎంత లబ్ధి పొందారనే విషయం సులభంగా తెలుస్తుందని అన్నారు. ఇందుకోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై కూడా అధికారులతో చర్చించారు. ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

**ఆర్టీసీని లాభాల బాట పట్టించాలి: ముఖ్యమంత్రి** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీకి ఆర్థిక భారం తగ్గించి, సంస్థను లాభాల బాట పట్టించే మార్గాలపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఆదాయ మార్గాలను పెంపొందించడం, నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభసాటిగా మార్చాలని సూచించారు. లాభాల ఆర్జన కోసం ఎలాంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై కార్యాచరణ రూపొందించాలని కోరారు.

**ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రాధాన్యత** రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్న బస్సులను కూడా ఎలక్ట్రికల్ బస్సులుగా మార్చడం ద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందని అన్నారు. ఈ బస్సులకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని కూడా సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఆర్టీసీ స్వయంసమృద్ధి సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నకిలీ ఆర్సీలు, ఫేక్ డాక్యుమెంట్లు తయారు



కర్నూలు జిల్లా,గూడూరు గ్రామాణికి చెందిన తెలుగు చంద్ర కుమార్,చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఎపి–40–%ణవీ%–5620 అను నంబర్ గల తన వాహనంపై చేరుకొని,పార్కింగ్ చేశాడు.ఈ నేపథ్యంలో వాహనంను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పిర్యాదు చేశాడు.అతని పిర్యాదు మేరకు కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో జూన్,18వ తేదీన కేసు నమోదు చేయడం జరిగింది.కేసు దర్యాప్తులో భాగంగా షేక్ బాబా ఫకృద్దీన్, షాకీర్ బాషా, షేక్ దాదాపీరాలను అరెస్ట్ చేసి వారి నుండి 23 మోటార్ సైకిళ్ళు,ఒక ఆటో స్వాధినం చేసుకున్నారు.అదే కేసులో పరారిలో ఉన్న నంద్యాల జిల్లాకు చెందిన సుభాన్,షాపీరాలను మూడవ పట్టణ సిఐ శేషయ్య,సిబ్బందితో కలిసి సోమవారం నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్,మధులోక్ బార్ వద్ద అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్బంగా నిందుతులను విచారణ చేయగా... ప్రధాన నిందుతుడు నంద్యాల టౌన్, ఫాతిమా నగర్ కు చెందిన షేక్ షాపిర్ బాషా నకిలీ ఆర్ సిలు,సర్టిఫికెట్ లు,ఎన్ ఓసిలు తయారుచేసినట్లు గుర్తించడం జరిగిందని అన్నారు.ఇందులో ప్రత్యేక నిఘా సారించడం ఈ ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఇందులో షేక్ షఫీర్ బాషాతోపాటు,కర్నూలు నగరం, రెవిన్యూ కాలనికి చెందిన వ్యక్తి, డోన్,ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పెనుగొండ సూరప్ప, నంద్యాల టౌన్,బాల్కొండ హాల్ కు చెందిన షేక్ సుభాన్ లను అరెస్ట్ చేశారు. ఈ సందర్బంగా సోమవారం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ శేషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి కర్నూలు డిఎస్పీ కె.బాబు ప్రసాద్ హాజరై వివరాలు వెల్లడించారు. ప్రధాన నిందుతుడు షాపిర్ బాషా టాయోటా–ఎపి -03-ఎపి-0999,హోండా సిటీ - %యా-09-జు=%-3060 అను వాహనాలలో కంప్యూటర్ సదుపాయం, నెట్ సదుపాయం ఏర్పాటుచేసుకుని నకిలీ ఆర్ సిలు,సర్టిఫికెట్ లు,ఎన్ ఓసిలు తయారుచేసి ప్రజలకు అమ్మకాలు జరిపినట్లు చెప్పారు.షాపిర్ బాషాకు మధ్యవర్థులుగా పెనుగొండ సూరప్ప,షేక్ సుభాన్ లు వ్యవహారిస్తూ ప్రజల నుండి ఆర్డర్ లు సేకరించడం,అమ్మకాలు జరపడం వారి కర్తవ్యం అని చెప్పారు.ఈ ప్రకారంగా డి.సుధీర్ బాబుకు 150 నకిలీ ఆర్.సిలు,పోలీస్ ఎన్ ఓసిలు అందచేశాడు.పెనుగొండ సూరప్పకు 500 నకిలీ సర్టిఫికెట్ లు అందచేశాడు. అదేవిదంగా షేక్ సుభాన్ 50 నకిలీ ఆర్.సిలు అందచేశాడు.ప్రక్రియలో భాగంగా పేస్ బుక్ ద్వారా పివిసి చీప్ కార్డ్స్ అవైలబుల్ హియర్ అని ప్రకటనతో ప్రచారం చేసుకున్నాడు.ఆ ప్రచారంలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక,తమిళనాడు,ఢిల్లీ,మహారాష్ట్ర, పుదుచ్చేరి,కేరళ,



హిమాచల్ ప్రదేశ్, పంజాబ్,ఒరిస్సా,గుజరాత్ రాష్ట్రాలకు సైతం వీటిని పంపిణీ చేశారన్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.వీరి నుండి రెండు నకిలీ ఎన్ ఓసిలు,18 నకిలీ ట్రేడ్ ఐటిఐ సర్టిఫికెట్ లు,రెండు నకిలీ ఆర్ సిలు,రూ. 12500 నకిలీ కరెన్సీ,ఒక ల్యాప్ ట్యాప్,ఒక ఎల్ జి మానిటర్,ఒక ఐ బాల్ సిపియు,ఒక కార్డు ప్రింటర్,ఒక ఎప్సన్ ప్రింటర్, ఒక సీల్,ఒక నకిలి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,150 ఎం టి పివిసి చీప్ కార్డ్స్,220 వివిధ రాష్ట్రాల నకిలీ ఆర్ సిలు,రెండు హార్డ్ డిస్క్ లు స్వాధీనం చేసుకున్నారు.అలాగే వీరి ద్వారా పొందిన ఆర్ సిలు,సర్టిఫికెట్ లు,పోలీస్ ఎన్ ఓసిలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు ప్రారంభిస్తామని డిఎస్పీ తెలిపారు.కేసు చేదనలో కృషి చేసిన సిఐ పి.శేషయ్య, నాగశేఖర్,ఎస్ ఐలు చంద్ర,మల్లికార్జున, అంజనప్ప,రెహమాన్,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు,జె.శేఖర్, చంద్రబాబు నాయుడు,కిరణ్ కుమార్, కానిస్టేబుళ్లు మహేష్,పరమేశ్వరుడు, వీరబాబులను డిఎస్పీ అభిందించారు.

# మెదడును పదిలంగా కాపాడుకుందాం

## అంతర్జాతీయ మెదడు దినోత్సవం జూలై 22న

**డా. చల్లెపల్లె బాబురావు**

**కర్నూలు పల్లె వెలుగు .** వయసుతో సంబంధ లేకుండా నిత్యం ఎంతో మంది ప్రజలు న్యూరాలజీ సమస్యలతో బాధపడుతున్నారు. మానవ శరీరంలో అతి కీలక పాత్ర పోషించేది మెదడు. అయితే దీనిపై తీవ్రమైన ఒత్తిడి పెరగడంతో అనేక సమస్యలు వస్తున్నాయి. అయితే మెదడును మనం ఎంత పదిలంగా చూసుకుంటే అది మనకు అంత సహకరిస్తుంది. మెదడుపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 22న అంతర్జాతీయ మెదడు దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతారు. ఈ యేడు వయసుల వారికి అన్ని వయసుల వారికి మెదడు ఆరోగ్యం అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. అంటే మెదడు అనేది అన్ని వయసుల వారికి ఎంతో అవసరమో అనేది ఈ థీమ్ తెలియజేస్తుంది. కొన్ని న్యూరాలజీ జబ్బులకు పూర్తిగా నయం చేసే ట్రీట్మెంట్ అందుబాటులో లేదు. అందుకే ఇలాంటి జబ్బులను ప్రాథమిక దశలోనే గుర్తించడానికి అవసరమైన అవగాహన కల్పించడం తప్పనిసరి. ఇలాంటి జబ్బులు రాకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవడం కూడా తప్పనిసరి. ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా స్ట్రోక్ గురించి ప్రాథమిక అవగాహన.

**బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం గురించి అవగాహన):** ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారు బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యే వారు. ఇప్పుడు 20 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు వారు స్ట్రోక్ కు గురై చికిత్స కోసం వస్తున్నారు. మధ్య వయస్సు వారు పక్షవాతం బారిన పడటంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయి. అందుకే స్ట్రోకు గురైన తరువాత ప్రతి నిమిషం విలువైనదే.

**బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి?** ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా, మెదడుకు ఆక్సిజన్, పోషకాలను తీసుకెళ్లే రక్తనాళాలకు అవరోధం కలగడం లేదా చిట్లడం వల్ల మెదడులోని కొంత భాగం మరణానికి దారితీసి స్ట్రోక్కు గురవుతారు.

**పక్షవాతానికి కారణాలివే:** యువత ఎక్కువగా స్ట్రోకు గురవడానికి ప్రధాన కారణం స్మోకింగ్, ఆల్కాహాలు (పొగతాడం, మద్యం సేవించడం). జీవన విధానంలో మార్పులు, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ ఎక్కువ, ఊబకాయం, గుండె జబ్బులు, ఈస్ట్రోజన్ కలిగి ఉన్న హార్మోన్ థెరపీలు, గర్భనిరోధక మాత్రలు వాడిన మహిళల్లో స్ట్రోక్ వచ్చే అవకాశము ఎక్కువ. కొంత మందిలో పుట్టుకతోనే జన్యుపరమైన లోపాల కారణంగా రక్తం గడ్డకట్టే గుణం ఉండి పక్షవావం రావచ్చు. అన్యూరిజం వంటి రక్తనాళాల గోడలు బలహీనంగా ఉండటం వల్ల పక్షవాతం రావచ్చును.

**పక్షవాతములో రకాలు :** ఇస్కీమిన్ స్ట్రోక్ : రక్తనాళంలో అడ్డంకుల కారణంగా ఈ విధమైన స్ట్రోక్ వస్తుంది. పక్షవాతానికి గురయ్యే వారిలో 80% ఈ రకమైన పక్షవాతానికే గురవుతారు.

**హెమరేజిక్ స్ట్రోక్ :** రక్తనాళం చిట్లడం వల్ల వస్తుంది. పక్షవాతాన్ని గుర్తించడం ఎలా? 1. ఒకవైపు చేయి, కాలు పనిచేయక పోవడం, ఫలితంగా నడవటానికి ఇబ్బంది పడటం 2. ఆకస్మాత్తుగా తల తిరడగం (%ఖవతీఅస్త్రశీ%) మరియు శరీరంలో బ్యాలెన్స్ కోల్పోవడం 3. మూతి ఒకవైపుకు వంకరగా పోవడం 4. మాట్లాడే విధానం సరిగా లేకపోయినా లేదా ముద్దగా మాట వస్తున్నా కూడా స్ట్రోక్ గా అనుమానించాలి. 5. దృష్టి యొక్క ఇబ్బందులు: వ్యక్తి సడన్ గా చూపు కోల్పోవడం మరియు వస్తువులు రెండుగా కనిపించడం కూడా చూస్తాము. 6. ఆకస్మాత్తుఆ, తీవ్రమైన తలనొప్పి రావడం, వాంతులు రావడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు రావచ్చు.

**స్ట్రోక్ ను నిర్ధారించడం ఎలా?** స్ట్రోక్ అనేది అత్యవసర పరిస్థితి. కనుక స్ట్రోక్ యొక్క రోగ నిర్ధారణ వేగంగా జరగాలి మరియు ఎలాంటి రకమైన స్ట్రోక్ వచ్చిందో తెలుసుకోవడం తప్పనిసరి. దాని కోసం సిటీ స్కాన్, ఎం.ఆర్.ఐ బ్రెయిన్ వంటి పరీక్షలు అవసరం అవుతాయి. స్ట్రోక్ వచ్చిన తరువాత మొదటి 4– 5 గంటలు అత్యంత కీలకం: చికిత్స విధానాలు: చికిత్స యొక్క విధానం స్ట్రోక్ రకంపై ఆధారపడి ఉంటుంది. రక్తనాళములో అడ్డంకుల వల్ల వచ్చే స్ట్రోక్లో (ఇస్కీమిక్ స్ట్రోక్) థ్రాంబో లైటిక్ థెరపి, మెకానికల్ థ్రాంబెక్టమి వంటివి ఉంటాయి. ఇలాంటి ట్రీట్మెంట్ వల్ల తొందరగా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంటుంది.

**థ్రాంబో లైటిక్ థెరపీ:** అల్టెప్లేజ్ లేదా టీనక్ట్ ప్లేజ్ అనే ఇంజక్షన్ ఇవ్వడం వల్ల రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించ వచ్చును. ఈ ఇంజక్షను పక్షవాతం లక్షణాలు కనిపించిన 4 – 5 గంటల్లోనే చేయగలము.

**మెకానికల్ థ్రాంబెక్టమి:** థ్రాంబోలైసిస్ ఇంజక్షన్తో తొలగించలేని పెద్ద గడ్డలను తొలగించ వచ్చును. కరోటిడ్ ఎండార్టెక్టమి అనే ట్రీట్మెంట్తో స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించ వచ్చును. రక్తం పలుచగా చేసే మందులు క్రమంతప్పకుండా వాడవలసిన అవసరం ఉంటుంది. బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ కోసం మందులు వాడాలి. హెమరేజిక్ స్ట్రోక్ అయితే బీసీ (రక్తపోటు) తగ్గించాల్సిన అవసరం ఉంటుంది. కొన్నిసార్లు లక్షణాల తీవ్రతనుబట్టి శస్త్ర చికిత్సలు అవసరం అవుతుంది. ప్రాథమిక వైద్యము తరువాత ఫిజియోథెరపి, ఆక్యుపేషనల్ థెరపి, స్పీచ్ థెరపి, డైటీషియన్, సైకాలజిస్ట్ అవసరం ఉంటుంది. మెదడులోని బ్రెయిన్ స్ట్రోక్స్, తలనొప్పి, మూర్ఛ వ్యాధి, పార్కిన్సన్ వ్యాధి, మతిమరుపు జబ్బులు వంటి సమస్యలకు ఇటీవల కాలంలో అత్యాధునికి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. కిమ్స్ హాస్పిటల్ కర్నూలులో ప్రత్యేకంగా న్యూరాలజీ సంబంధించిన వ్యాధలకు విజయవంతంగా చికిత్స అందిస్తున్నాం.

# కన్నేస్తే ఖాళీ కావాల్సిందే

అప్పటి సీఎం జగన్ అండదండలతో ఉమ్మడి జిల్లాలో మిథున్ రెడ్డి రెచ్చిపోయారు. రూ.3,200 కోట్ల మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారిగా అరెస్టయి రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉన్నారు.

**ఉమ్మడి జిల్లాతో మిథున్‌రెడ్డికి సంబంధం?** వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2022లో కడప జిల్లా రాజంపేట ఎంపీగా ఉన్న పీవీ మిథున్‌రెడ్డిని అప్పటి సీఎం జగన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించారు. అప్పటి నుంచీ మిథున్‌రెడ్డి జిల్లాలో చెలరేగిపోయారు. జగన్ మెప్పుకోసం.. జగన్ ఆర్థిక ప్రయోజనాల కోసం అడ్డంగా బరి తెగించేశారు. కలెక్టర్లు, ఎస్పీలుగా ఎవరుండాలో ఆయనే డిసైడ్ చేసేవారు. అయితే అప్పటికే జగన్ ప్రభుత్వం తెచ్చిన మద్యం పాలసీలో మిథున్‌రెడ్డి కీలకంగా మారారు. మద్యం ముడుపులు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలి? ఏబ్రాండ్‌లను అనుమతించాలి? వంటివన్నీ మిథున్‌రెడ్డి చక్కబెట్టారు. పెద్దాపురం మండలం చినబ్రహ్మదేవంలోని కేబీకే బయోటెక్ నుంచి స్పిరిట్ కొనుగోలులోనూ చక్రం తిప్పినట్టు సమాచారం. ప్రభుత్వం మారాక గతేడాది మద్యం కుంభకోణానికి సంబంధించి సీఐడీ జరిపిన సోదాల్లో చినబ్రహ్మదేవంలోని కేబీకే బయోటెక్ కంపెనీ కూడా ఉంది. డిస్టిలరీల లెక్కలు, కేబీకే నుంచి వెళ్లిన సరుకు లెక్కల్లో వ్యత్యాసాలపై ఆరా తీసింది. తాజాగా ఈ కుంభకోణంలో మిథున్‌రెడ్డి పాత్ర బయటపడడంతో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలుపాలయ్యారు.

**రిజర్వ్ ఫారెస్ట్ తవ్వించేశారు...** విశాఖ జిల్లా నాతవరం మండలం బమిడికలొద్దు వద్ద లేటరైట్ కొండలపై జగన్ కన్ను పడింది. లీజుదారుడిని దారికితెచ్చుకుని మిథున్ రెడ్డి వాలిపోయారు. తవ్విన లేటరైట్‌ను జాతీయరహదారి మీదుగా కడపలోని సిమెంట్ ఫ్యాక్టరీకి తరలించే దగ్గర చిక్కొచ్చింది. దీంతో మిథున్‌రెడ్డి పెద్ద స్కెచ్ వేశారు. బమిడికలొద్దు లేటరైట్ క్వారీకి అతి సమీపంలో రౌతులపూడి ఉండడంతో క్వారీ నుంచి జల్దాం వరకు రహదారిని నిర్మించి అక్కడి నుంచి కత్తిపూడి హైవే మీదుగా కడపకు లేటరైట్ తరలింపునకు స్కెచ్ వేశారు. ఈ మేరకు చెల్లూరు–బమిడికలొద్దు మధ్య ఉన్న ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న రిజర్వ్‌ఫారెస్ట్‌ను అటవీశాఖ అ నుమతుల్లేకుం డా తవ్విపారే శారు. ఇక్కడి నుంచి కడపలో భారతి సిమెం ట్‌కు లేటరైట్ తరలించేశారు.

**సెజ్‌లు..పోర్టు..** పదివేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాకినాడ సెజ్ దేశంలోనే పెద్దది. ఇందులో 51 శాతం జీఎమ్మార్, కాకినాడ డీప్ వాటర్‌పోర్టు నిర్వహణదారుడైన కేవీరావుకు 0.29 శాతం, ఆయనకే చెందిన కాకినాడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ ప్రై వేట్ లిమిటెడ్(కేఐహెచ్‌పీఎల్)కు 33.75 శాతం వాటాలున్నాయి. వీటన్నింటిపై జగన్ కన్నేయగా, మిథున్‌రెడ్డి రంగంలోకి దిగి వైవీ.విక్రాంత్‌రెడ్డితో కలిపి స్కెచ్ వేశారు. కేవీ రావును బెదిరించి వాటా రాయించేసుకున్నారు. కాకినాడ సీపోర్టు(డీప్‌వాటర్‌పోర్టు)పైనా జగన్ కన్నేయడంతో మిథున్‌రెడ్డి బెదిరించి 41.12శాతం వాటాను కేవీ రావు జగన్ చెప్పిన అరబిందోకు విక్రయించారు.

**బెదిరించి..వాటాలు కొట్టేసి..**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వం తాడ కొండల్లో లేటరైట్ సిమెంట్ తయారీ, అ ల్యూమినియం ఉత్పత్తికి ఆధారం. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆంధ్రు శ్రీనివాస్ 2013లో వంతాడ కొండపై 20 ఏళ్ల పాటు 200 ఎకరాల్లో లీజులు దక్కించుకున్నా రు. 41.25 లక్షల మెట్రిక్ టన్నుల లేటరైట్ గను లపై జగన్ ఆదేశాలతో మిథున్‌రెడ్డి కన్నేశారు. లీజుదారుడిని బెదిరించి బలవంతంగా డీల్ కు దిర్చారు. దీని ద్వారా ఏడాదికి అప్పటి ప్రభుత్వ పెద్దలు రూ.180 కోట్లు వెనకేసుకున్నారు.

**ఎన్నికల్లో.. డబ్బు..మందు...** ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హోదాలో మిథున్ రెడ్డి గత ఎన్నికల్లో టీడీపీని ఓడించడానికి మద్యం, అక్రమ సొమ్ము వందల కోట్లలో ఇక్కడ డంప్ చేశారు. ఈమేరకు అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడితో స్కెచ్ వేశారు. పిఠాపురంలో పవన్‌ను ఓడించడానికి మిథున్‌రెడ్డి కొన్ని రోజు లు జిల్లాలోనే మకాం వేశారు. కడప నుంచి నకిలీ మద్యాన్ని వ్యాన్లలో తరలించారు. ఒక్క పిఠాపురానికి కోట్లలో నకిలీ మద్యం డంప్ చేశా రు. పోటీ తీవ్రంగా ఉన్న నియోజకవర్గాలకు రూ.30 కోట్లు, కోట్ల విలువైన మద్యం మిథున్‌రెడ్డి కనుసన్నల్లోనే పంపిణీ జరిగింది. ఈ మందు పలుచోట్ల జిల్లాల్లో పట్టుబడింది. ఈ బాటిళ్లు అత్యంత నాసిరకంగా తేల్చారు.

**సెంట్రల్ జైలులో ఎంపీ మిథున్‌రెడ్డి** లిక్కర్‌స్కామ్‌లో ఏ4, వైసీపీ ఎంపీ పెదిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డికి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీ నంబర్ 4196 కేటాయించారు. సెంట్రల్ సూపరింటెండెంట్ రాహుల్ కథనం ప్రకారం. ఆదివారం రాత్రి 8:50 గంటలకు నిందితుడిని జైలులోకి తీసుకున్నారు. అతన్ని స్నేహా బ్లాక్ బ్యారక్‌లో ఉంచారు.

# మద్యం కుంభకోణంలో చట్టం తనపని తాను చేసుకుపోతుంది: జనార్ధనరెడ్డి

**వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో చట్టం తనపని తాను చేసుకుపోతుందని మంత్రి బీసీ జనార్ధనరెడ్డి చెప్పారు.**

**మద్యం కుంభకోణంలో చట్టం తనపని తాను చేసుకుపోతుంది: జనార్ధనరెడ్డి**

ఇంటర్నెట్ డెస్క్: వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో చట్టం తనపని తాను చేసుకుపోతుందని మంత్రి బీసీ జనార్ధనరెడ్డి చెప్పారు. తిరుపతిలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'జగన్ తీరు చూస్తుంటే, దొంగే దొంగా దొంగా అన్నట్లు ఉంది. కక్షపూరిత రాజకీయాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్. రాష్ట్రంలో ఇసుక, మద్యం కుంభకోణం జరిగిందని పిల్లోడిని అడిగినా చెబుతారు.

# నేత ముసుగులో నేరస్థుడు జగన్

## ఎంపీ అరెస్టు వెనుక రాజకీయ దురుద్దేశం లేదు: అనిత



మాజీ సీఎం జగన్ రాజకీయ నాయకుడి ముసుగులో ఉన్న నేరస్థుడని హోం మంత్రి వంగలపుడి అనిత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 'జగన్ నేరస్థుడు కాబట్టే ఆయన అండ్ కో కూడా వైసీపీ హయాంలో అక్రమాలు, అవినీతికి పాల్పడింది. రాష్ట్రాన్ని ఐదేళ్లు దోపిడీ చేశారు. వారి అక్రమాలను బయటపెట్టి సాక్ష్యాధారాలతో అరెస్టు చేస్తున్నాం. దాన్ని రాజకీయంగా వాడుకోవాలని ప్రయత్నించడం నీచం. ఒక ఎంపీని ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం సాధ్యమా..? ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు వెనక ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవు. వారు చేసిన అవినీతి, అక్రమాలు బయటపడినా కూటమి ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగడం వారి నైజం. ఇంత జరుగుతున్నా జగన్ మాత్రం అక్రమార్కులను, మహిళలను విమర్శించే వారినే వెనకేసుకొస్తున్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున మిథున్‌రెడ్డి అంశంపై నేను మాట్లాడలేను. అక్రమాలకు పాల్పడినవారు మూల్యం చెల్లించుకోక తప్పదు' అని మంత్రి అనిత చెప్పారు.

# ఓర్వకల్లు( కర్నూలు) నుంచి విజయవాడకు ప్రతిరోజు విమాన సర్వీస్

### -ఓర్వకల్లు విమానాశ్రయంకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా త్వరలో అధికారిక ప్రకటన

### ఎంపీ డా. బైరెడ్డి శబరి

**నంద్యాల జూలై 21 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా ఓర్వకల్లు ( కర్నూలు) విమానాశ్రయం నుంచి రాష్ట్ర రాజధాని (అమరావతి)విజయవాడకు ప్రతి రోజు విమాన సర్వీస్ నడపాలని, విజయవాడకు వెళ్లే విమాన ప్రయాణికు లకు అనువుగా సమయ మార్పులు చేయాలని, ఓర్వకల్లు విమానాశ్రయకు గతంలో కేంద్ర ప్రభుత్వం హామీ మేరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని కోరగా త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని కేంద్ర పౌర విమానాయశాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.సోమవారం ఢిల్లీ లో కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలసి వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాయలసీమ ప్రజల ఆకాంక్ష మేరకు దేశం లోనే బ్రిటిష్ పాలకులపై తొలి తిరుగుబాటు నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ఓర్వకల్లు (కర్నూలు) ఎయిర్పోర్ట్ కు పెట్టాలని, అలాగే నైట్ ల్యాండింగ్ సదుపాయం కల్పించాలని, ఓర్వకల్లు (కర్నూలు) నుంచి విజయవాడ డైలీ విమాన సర్వీస్ నడపాలని, విజయవాడ విమానానికి ప్రయాణికులకు అనువుగా సమయ మార్పు చేయాలని, కొత్త మార్గం చెన్నై ? తిరుపతి ? ఓర్వకల్లు (కర్నూలు) (సోమవారం నుంచి శుక్రవారం) ? చెన్నై విమాన సర్వీస్ కొనసాగించాలని కేంద్ర పౌర



విమానాయ శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకు వివరించడం జరిగిందని, అన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# చిరంజీవి పుట్టినరోజు వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి .




**నంద్యాల ప్రతినిధి. జూలై 21 .పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో చిరంజీవి పుట్టినరోజు వేడుకల పోస్టర్ను మంత్రి ఫరూక్ ఆవిష్కరించారు. చిరంజీవి రామ్ చరణ్ యువత జిల్లా అధ్యక్షులు, జనసేన నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ పోస్టర్ను ఆవిష్కరించారు. వచ్చే నెలలో చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా నంద్యాలలో వారం రోజులపాటు చేయబోయే సేవా కార్యక్రమాల గురించి మంత్రి ఫరూక్ కు ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి వివరించారు.ఈ సేవా కార్యక్రమాలలో తాను కూడా పాల్గొంటానని మంత్రి ఫరూక్ తెలిపారు. సేవా కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి ఒక్కరిని మంత్రి ఫరూక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, జనసేన నాయకులు సాయి జయంత్, వెంకటేష్, నాగార్జున, సురేష్, బ్లడ్ అచ్చు, సలీం, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి





### ప్రజల సమస్యలను ఓపిక తో విని పరిష్కారాన్ని చూపించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, ప్రజల సమస్యలను ఓపిక తో విని పరిష్కారాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అనే అంశం పై ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకున్న సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సి.బెలగల్, గోనెగండ్ల, కోడుమూరు, నందవరం, వెల్దుర్తి , గూడూరు మండలాల తహసిల్దార్ లు ప్రజల సమస్యలను ఓపికగా వినడం లేదని, సరిగా ప్రవర్తించడం లేదనే ఫిర్యాదులు వచ్చాయన్నారు.. అధికారులు ప్రజలతో ఓపికతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసి వారి నుండి సానుకూల స్పందన పొందాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, స్కిల్ డెవలప్మెంట్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్, డి ఆర్ డి ఓ పిడి, హౌసింగ్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుచేసి కప్పి పుచ్చుకోవడమేంటి జగన్

### ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని రూరల్ పల్లె వెలుగు జూలై 21** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మద్యం పాలసీలో సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి ఎంతోమంది జీవితాలను కష్టాల్లో పడేసి నేడు ఎలాంటి తప్పు చేయలేదు అనడం హాస్యాస్పదంగా ఉందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి విమర్శించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక క్వార్టర్ ధర గత ప్రభుత్వంతో పోలిస్తే ఎందుకు అంత ఎక్కువ పెంచారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అలాగే లిక్కర్ మాఫియా ద్వారా సంపాదించిన సంపాదనను ఎక్కడికి ట్రాన్స్ఫర్ చేశారో కూడా ప్రజా క్షేత్రంలో బయట పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం ని మించిన అవినీతి జగన్ ప్రభుత్వంలో జరిందన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలి అన్నారు. అవినీతి జరగలేదని సాక్షి పేపర్లో చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తూ ప్రజలలో అభాసుపాలవ్వడం ఏంటి అన్నారు. నిజంగా ప్రభుత్వ లిక్కర్ కార్యకలాపాల్లో అవినీతి జరిగినందుకే ఈరోజు అరెస్టుల పర్వం కొనసాగుతోందని తప్పు చేసినందుకే 42 మంది పైన కేసులు ఫైల్ అయ్యాయని దానికి సంబంధించి 12 మందిని అరెస్టు చేయడం కూడా జరిగిందని ఈరోజు చేసిన తప్పును చేయలేదని చెప్పడానికి కోర్టులను సైతం తప్పు పట్టే పరిస్థితి జగన్ తీసుకు వస్తున్నారని ఈ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, వెల్లాల మధుసూదన్ శర్మ,ఉపేంద్ర కుమార్,దేశాయ్ చంద్రన్న,నాగరాజ్ గౌడ్, పంపాపతి,కౌన్సిలర్ సురేష్, నాగార్జున,ఉషారాజ్,మహదేవ్,మల్లికమ్మ,కపిటి రాజు పాల్గొన్నారు

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 103 ఫిర్యాదులు.

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 21-07-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 103 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.



**ఫిర్యాదులలో కొన్ని.** 1). మూడు నెలల క్రితం కొండమాయపల్లె గ్రామా ప్రెసిడెంట్ మరియు బొజ్జయ్య అనే వ్యక్తులకు సుమారు 1,36,000/-రూపాయల విలువగల 96 బస్తాల వరి ధాన్యాన్ని కొని నాకు మూడు రోజులలో డబ్బులు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని నాకు న్యాయం చేయండని గోస్పాడు మండలం జూలపల్లి గ్రామానికి చెందిన జబ్బార్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నేను శిరివెళ్ల నందు ఒక ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తున్నాను. నాకు పొదుపు లక్ష్మి సంఘంలో (సి ఆర్ పి) పనిచేస్తున్న షేక్. వహిదా అను వ్యక్తి నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి సుమారు 08 లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బంది పెడుతుందని నాకు న్యాయం చేయండి అని పటాన్. షరీఫ్ ఖాన్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ స్పందించి త్వరగా వచ్చిన ఫిర్యాదులపై ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంపు హర్షణీయం

### కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలలుగా మున్సిపల్ నాన్-పిహెచ్ వర్కర్లు చేపట్టిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మూడు కేటగిరీల ఉద్యోగులకు మూడు వేల రూపాయల వేతనాన్ని పెంచుతూ సోమవారం జీవో నెంబర్ 124 జారీ చేయడం హర్షించదగ్గ విషయమని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం కార్మికుల ఆశించిన స్థాయిలో పెంచకపోయినప్పటి, భవిష్యత్తులో తప్పనిసరిగా పెంచాలని కోరారు. అలాగే కార్మికుల ఇతర డిమాండ్లను సైతం ప్రభుత్వం పరిష్కరిచాలని శ్రీహర్ష పేర్కొన్నారు.

# ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి





### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 21 అర్జీలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి చట్టపరిధిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. 19వ వార్డు చంద్రశేఖర్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికుడు బి.శ్రీనివాసరావు విన్నవించారు. 2. నెహ్రూ నగర్ నందు ఎక్కువ ఎత్తులో ఉన్న డ్రైనేజీ కాలువను సరి చేయలని స్థానిక అమీర్, హైదర్, కోరారు. 3. 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్ నందు శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీ కాలువలు పునః నిర్మించాలని తేదేపా బూత్ ఇంచార్జులు సురేష్, ఈశ్వర్, ఏసు కోరారు. 4. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు తమ నివాసాల వద్ద 15 సెంట్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు ప్రవీణ్ రెడ్డి, గుర్రప్ప కోరారు. 5. 19వ వార్డు సుద్దవాగు ఆనుకుని ఉన్న దేవాలయ సమీప ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని శ్రీరాములు, పుల్లయ్య, తదితరులు విన్నవించారు. 6. బుధవారపేట మారెమ్మ గుడి సమీపంలో తాగునీటి పైప్లైన్ ద్వారా సక్రమంగా రావడం లేదని, పరిశీలించి నూతన పైప్లైన్ ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ ప్రతినిధులు పేరపోగు నరేష్, సురేష్, లక్ష్మీదేవిని కోరారు. 7. 29వ వార్డు రాందాస్ నగర్ నందు సిసి డ్రైన్ నిర్మించాలని స్థానికులు జి.బిందు, విశ్వేశ్వర ఆచారి, దిలిప్ కుమార్ రెడ్డి విన్నవించారు.

# ఆటోనగర్లో మౌలిక వసతులు కల్పించాలి .సిపిఐ .

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన ఆటో నగర్ లో కార్మికుల వేదన వర్ణనాతీతం అని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆ ప్రాంతాన్ని పరిశీలించి జరిగింది నంద్యాల పట్టణంలో ప్రశాంతంగా మెకానిక్ పనులు నిర్వహిస్తూ జీవిస్తున్న తరుణంలో అప్పుడు మెకానిక్ షెడ్లు పట్టణ శివారు ప్రాంతంలో ఉండాలని అప్పటి రాజకీయ నాయకులు అధికారులు ఆటోనగర్లో కొన్ని ఎకరాలు స్థలం కేటాయించి షెడ్లు ఏర్పాటు చేసుకొని ఈ ప్రాంతంలోనే మెకానిక్ పనులు నిర్వహించాలని చెప్పడం జరిగింది. కానీ గత 20 సంవత్సరముల నుండి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది అధికారులు వచ్చినా ఆ ప్రాంతంలో ఒక్క సీసీ రోడ్డు గానీ డ్రైనేజీ గాని ఏర్పాటు చేయలేదని చెప్పారు. అప్పటినుండి ఇప్పటివరకు అక్కడ మెకానిక్ పనులు చేసుకునే కార్మికులు వర్షాకాలం వచ్చిందంటే మోకాళ్లొత్తు బురదలో వర్షపు నీటిలో వెహికల్ లో పోతూ జారి కింద పడుతూ గాయాలపాలు అవుతూ అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అయినా కూడా ఈ ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులకు గాని ఏమాత్రం చీమకుట్టినట్టు లేదు ఎలక్షన్లు వచ్చినయంటే అక్కడ రాజకీయ నాయకులు ప్రత్యక్షమై ఏదో ఒక హామీ ఇచ్చి మభ్యపెట్టి వారి ఓట్లు దండుకొని మరలా వారి సమస్యను మరవడం జరుగుతుందని అన్నారు ఇప్పటికైనా మినిస్టర్ ఫారుక్ అధికారులు త్వరగా ఆటోనగర్లో మౌలిక వసతులు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో అక్కడ వర్క్ చేసుకునే మెకానిక్ కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.



# ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నా



## కేసులకు భయపడే ప్రసక్తే లేదు భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల జూలై 21 పల్లె వెలుగు ):వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని లిక్కర్ స్కామ్ కేసులో ఇరికించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తాము కేసులకు భయపడే ప్రసక్తే లేదని భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వ నేతలపై మండిపడ్డారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం నేతలు వైయస్ఆర్సీపీ నాయకుల పై కార్యకర్తలపై అలాగే సోషల్ మీడియా యాక్టివిష్టులపై తప్పుడు కేసులు బనాయిస్తూ జైళ్ళ లోకి నెడుతున్నారని, ఇటువంటి కక్షపూరిత విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటిపోతున్న కూడా రాష్ట్రంలో ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన లేదని, అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కకు నెట్టి కేవలం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులపై, అలాగే ప్రభుత్వంలో పని చేసిన ఉన్నత స్థాయి అధికారులైన ఐఏఎస్ లు , ఐపీఎస్ ల పై క్షపూరితంగా వ్యవహరిస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కేసులు పెట్టి జైళ్ళ లోకి నెడుతున్నారని అన్నారు. లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి చార్జి షీట్ లో పేరు చేర్చడం కూటమి ప్రభుత్వ దుర్మార్గ చర్యలకు పరాకాష్ట అన్నారు. లిక్కర్ స్కామ్ లో నాడు యాభై వేల కోట్లు దోచుకున్నారని, 40 వేల కోట్లు దోచుకున్నారని, మరోసారి 30 వేల కోట్లు దోచుకున్నారని, మూడు వేల కోట్లు దోచుకున్నారని, నేడు 2వేల కోట్లు దోచుకున్నారని కూటమి నేతలు అసత్యపు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. డైవర్ట్ పాలిటిక్స్ కు కేరాఫ్ అడ్రస్ గా కూటమి ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తిరుపతి లడ్డు విషయంలో చేసిన రాద్ధాంతం ప్రజలు మరచిపోరని అన్నారు. ఎల్లో మీడియాని అడ్డుపెట్టుకొని అనేక కథనాలను వండి వారుస్తూ ప్రజల దృష్టిని మరలుస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతున్నదని, అడుగడుగునా బెల్టు షాపులు నిర్వహిస్తూ త్రాగండి తూగండి అనే రీతిలో నేడు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు విషయం రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం చట్ట పరిధిలో తన పని తాను చేసుకొని వెళ్లిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పంచుకున్న సోషల్ మీడియా యాక్టివిష్టులను అరెస్టులు చేసి రిమాండ్లు, తప్పుడు కేసులను బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం దాటిపోయిందని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారా లేదో ప్రజలకు తెలియజేయాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఎంతవరకు అమలు చేశారు? ఎంతమంది తల్లులకు వారి ఖాతాల్లో నగదును బదిలీ చేశారో చెప్పాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మబడి పథకం సంబంధించి తల్లుల ఖాతాలలో నగదును బదిలీ చేశామని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో గత ప్రభుత్వం ఇచ్చిన పథకాల కంటే ఎక్కడ కూడా ఒకరికైనా ఎక్కువ ఇచ్చిన దాఖలాలు లేవని, నంద్యాలలోని వివిధ వార్డులలో ఇప్పటికీ కూటమి ప్రభుత్వం హయాంలో తల్లికి వందనం పథకంలో భాగంగా ఇచ్చిన నగదు బదిలీల సంఖ్యను వివరించారు. తల్లికి వందనం అనే పథకం ఎంత మందికి ఇచ్చారు ఎంత బదిలీ చేశారు అన్నది ప్రజలకు పారదర్శకంగా చెప్పాల్సిన అవసరం ఉందని సూటిగా ప్రశ్నించారు. కేవలం కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నేతలను అణిచివేయాలని చిత్తూరులో పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణచివేసేందుకు చేసిన కుట్రలో భాగంగా ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి కేసులో ఇరికించారని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాగే వైఎస్సార్సీపీ కి చెందిన మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను అరెస్టు చేశారని వెల్లడించారు. సీనియర్ ఐపీఎస్ లు, ఐఏఎస్ ల ను కూటమి ప్రభుత్వం యొక్క కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నదని, ఆ అధికారులు వారి ఉద్యోగాలకు రాజీనామాలు చేసి వెళ్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటామనుకోవడం పొరపాటని, తప్పుడు విధానాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దింపుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడ దాల్మిల్ అమీర్ బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృత రాజ్, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు టీవీ రమణ, కౌన్సిలర్స్ విజయభాస్కర్, శాదిక్ భాష, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, జలీల్, కాల్వ నాగరాజు, ఎర్రన్న, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రజలను వేధిస్తున్న గ్యాస్ ఏజెన్సీలు



ప్రొద్దుటూరు జూలై 21 పల్లె వెలుగు ప్రొద్దుటూరు వ్యాప్తంగా పలు గ్యాస్ ఏజెన్సీలు ప్రజలను వేధిస్తున్నాయని, ప్రభుత్వం గ్యాస్ ఏజెన్సీలకు కేటాయించిన డబ్బుల లోనే డెలివరీ చార్జీలు కూడా కలిపి ఉన్నాయని, కానీ గ్యాస్ ఏజెన్సీలు ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నాయని, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు (బ్రహ్మయ్య మాదిగ వర్గం) గడ్డం నరసింహులు మాదిగ మరియు రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేశారు.. ప్రజల మీద 30 నుండి 50 రూపాయలు అధికంగా భారం మోపుతున్నారని, ఈ విషయంలో ఏజెన్సీలు ఆలోచన చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఆఫీస్ మెయింటెనెన్స్ కోసం మరియు ఉద్యోగుల జీతాల కోసం డబ్బులు కేటాయిస్తున్న కూడా ఏజెన్సీ లు వారి సొంత లాభాలను చూసుకుంటూ ఉన్నాయని, ఏజెన్సీలలో విధులు నిర్వహిస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్ లకు జీతాలు చెల్లించకుండా ప్రజల దగ్గర వసూలు చేసుకోమని చెప్పడం సరికాదని, వీరు ప్రజల దగ్గరికి వెళితే చీత్కారాలు ఎదుర్కొంటూ ఉన్నారని, గ్యాస్ ఏజెన్సీలు వీరికి జీతాలు ఎందుకు చెల్లించడం లేదని, జీతాలు ఇవ్వకపోవడం వలన ప్రజల దగ్గర నుంచి డబ్బులు అడుగుతున్నారు అని, గ్యాస్ ఏజెన్సీలు నెలకు లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సులు ఆలోచన చేయాలని ప్రతాప్ రెడ్డి మరియు గడ్డం నరసింహులు ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఈ విషయంలో ఏజెన్సీలు స్పందించకపోతే కలెక్టర్ ఆఫీస్ దగ్గర బహిరంగ ధర్నా చేస్తామని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తామని ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు... పట్టణంలోనే గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు డెలివరీ వారి ఆఫీస్ లోనే నిర్వహిస్తు ఉన్నారని , ఆఫీసులోకి వస్తే డెలివరీ చార్జీలు మినహాయించాల్సి ఉన్నా కూడా పూర్తి చార్జీలు తీసుకుంటూ ఉన్నారని, ఈ విషయంలో అతి త్వరలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని నాయకులు తెలియజేశారు..

## అన్నదాత సుఖీభవ’ పేరులేని రైతులు ఈ నెల 23వ తేదీలోపు అర్జీలు సమర్పించాలి.



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక మండల రెవెన్యూ అధికారి వెంకటరమణ గారి అధ్యక్షతన వీఆర్వోలకు మరియు వ్యవసాయ సిబ్బందికి అన్నదాత సుఖీభవ పథకంలో పేరు లేని రైతుల నుండి అర్జీలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. గడివేముల మండలంలోని అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితాలో పేరు లేని రైతులు ఈ నెల 23వ తేదీలోపు సంబంధిత రైతు సేవా కేంద్రంలో అర్జీలు సమర్పించండి. ఆధార్ నెంబరు తప్పు పడిన రైతులు, జాయింట్ ఎల్పి సమస్య ఉన్న రైతులు, చనిపోయిన వ్యక్తి వారసులు మ్యుటేషన్ కొరకు అప్లై చేసుకోవాలని మరియు అలాగే రెవెన్యూ సమస్యలు సంబంధించిన ఉన్నవాళ్లు మీ అర్జీలను వీఆర్వోలకు మరియు రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఇవ్వాలని రైతులకు కోరడమైనది. అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సాయం అందాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆకాంక్ష. లబ్ధిదారుల జాబితాలో రైతులు వారి పేరును తనఖీ చేసుకోవడాన్ని సులభతరం చేసేందుకు వ్యవసాయ శాఖ టోల్ ఫ్రీ నెంబరు, వెబ్‌సైట్ అడ్రస్‌లను అందుబాటులో ఉన్నాయి. అన్నదాత సుఖీభవ పోర్టల్ లో ‘స్టేటస్ చెక్’ పై క్లిక్ చేసి, ఆధార్ నంబరును నమోదు చేయడంతో వివరాలు తెలుసుకోవచ్చు. టోల్ ఫ్రీ నంబరు 155251 నంబరుకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటలలోపు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. రైతు సేవా కేంద్రాల్లోని నోటీసు బోర్డుల్లోను అర్హుల జాబితా ప్రదర్శించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 95523 00009 కు మెసేజ్ చేసి ఆధార్ నంబరు నమోదు చేయడంతో అర్హత వివరాలు తెలుసుకోవచ్చు. రైతుల ఫిర్యాదుల స్వీకరణకు వీలుగా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో గ్రీవెన్స్ మాడ్యూల్ అందుబాటులో ఉంది. గ్రామ స్థాయిలో ఫిర్యాదు చేయాలని భావిస్తే సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకుల లాగిన్‌లో ఫిర్యాదుల స్వీకరణకు అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పరిశ్రమలో ఉన్నత స్థాయిలో అవకాశాలు



నంద్యాల ప్రతినిధి. జూలై 21 . (పల్లె వెలుగు ):శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల, నంద్యాల లో కరియర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కెరీర్ క్యాంపస్ ట్రాన్స్ఫార్మర్ స్టూడెంట్స్ ప్రొఫెషనల్స్ ” అనే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం బీ.టెక్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, సమయపాలన, మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి కీలకతమైన అంశాలను నేర్పి, వారిని పరిశ్రమకు సిద్ధం చేసే విధంగా రూపకల్పన చేయబడింది. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఎం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, “ఈ రకమైన శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పరిశ్రమలో ఉన్నత స్థాయిలో అవకాశాలు పొందడానికి మార్గం సుగమం చేస్తాయి” అని తెలిపారు. కరియర్ డెవలప్మెంట్ సెల్ డీన్ మి. జె. డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, “విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు, మృదు నైపుణ్యాలు (సాఫ్ట్ స్కిల్స్) మరియు ప్రొఫెషనల్ ఇథిక్స్ లోనూ ప్రావీణ్యం సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం” అని పేర్కొన్నారు. శిక్షకుడు మి. అలీ జౌహర్ మాట్లాడుతూ, “విద్యార్థులు ఈ శిక్షణలో చురుకుగా పాల్గొని, పరిశ్రమలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందడానికి కావలసిన అన్ని నైపుణ్యాలను సంపాదించాలి” అని సూచించారు. విద్యార్థులు ఈ రకమైన శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును మరింత బలంగా నిర్మించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## చెన్నై అపోలో ఆసుపత్రిలో చేరిన సీఎం స్టాలిన్

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఈ ఉదయం ఆయన మార్నింగ్ వాక్ చేస్తుండగా... ఆయనకు కళ్లు తిరిగినట్టు అనిపించింది. దీంతో, ఆయనను హుటాహుటిన చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. స్టాలిన్ ను ఆసుపత్రిలో చేర్పించే సమయంలో ఆయన కుమారుడు, డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయనిధి కూడా ఆయన వెంట ఉన్నారు. మరోవైపు, స్టాలిన్ అస్వస్థతకు గురయ్యారనే వార్తతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

## కొలిమిగుండ్ల సిపిఐ కార్యదర్శిగా బోయ సూర్యనారాయణ ఎంపిక



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి:– బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల సిపిఐ కార్యదర్శిగా తలారి సూర్యనారాయణ నియమించినారు. సూర్యనారాయణ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన టువంటి పెద్దలకు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ, ప్రజానాట్యమండలి, బనగానపల్లె మండల సిపిఐ కార్యదర్శి శివయ్య ఇంకా పార్టీలో ఉన్న పెద్దలందరికీ నాయొక్క హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటూ నాకు అప్పగించినటువంటి బాధ్యతను సక్రమంగా క్రమశిక్షణగా నేను ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు సేవ చేస్తూ మన పార్టీని ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటానని, పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం కల్పించిన టువంటి పెద్దలందరికీ హృదయపూర్వక నమస్కారములు తెలియజేసుకుంటున్నాను.

## జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా” చింతా “



బండిఆత్మకూరు పల్లె వెలుగు జూలై 21: నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా బండి ఆత్మకూరుకు చెందిన చింతా నాగేశ్వరరావును నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎనిమిది మందిని నియమించారు. ఉపాధ్యక్షులుగా డోన్ కు చెందిన ను,నంద్యాల కు చెందిన నిమ్మకాయల సుధాకర్ ను, బనగానపల్లె కు చెందిన ఎస్కే చాందిని ని, శ్రీశైలం కు చెందిన ధూపాటి మురళీధర చౌదరిని, నంద్యాలకు చెందిన శేఖర్ రెడ్డి ఉపేంద్ర నాథ్ రెడ్డిని, పసుపుల ఉపేంద్ర కుమార్ ను, నందికొట్కూరు కు చెందిన ఎం శ్రీనివాసులు ను, శ్రీశైలం కు చెందిన ఎం వెంకటేశ్వర్లు ను ఉపాధ్యక్షులుగా నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా డోన్ కు చెందిన ఓ కిరణ్ ను, నంద్యాల కు చెందిన కాశెట్టి చంద్రశేఖర్ ను, బనగానపల్లె కు చెందిన ఏ శివకృష్ణ యాదవును నియమించారు. జిల్లా కార్యదర్శిగా డోన్ కు చెందిన నాగమోహన్ ను, నంద్యాల కు చెందిన కే భరత్ కుమార్ మను ప్రియ రెడ్డిలను, నందికొట్కూరు కు చెందిన ఈ శంకర్ గౌడ్ ను నంద్యాల కి చెందిన పి రోజమ్మను నియమించారు. జిల్లా ట్రెజరర్ గా నంద్యాలకు చెందిన పసుపుల శివ సాయిని ఐటీ కన్వీనర్ గా డోన్ కు చెందిన ఏ వీరేష్ కుమార్ ను నియమించారు.

## నంద్యాల జిల్లా 2 వ సిపిఐ మహాసభలు జయప్రదం చేయండి

### సిపిఐ మండల. కార్యదర్శి శివయ్య




బనగానపల్లె( పల్లె వెలుగు న్యూస్:– భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా మహాసభలు ఈనెల 30 31 తేదీలలో డోన్ పట్టణంలో జరుగుతున్నవి సోదరీ సోదరులారా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై అవతరించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది ఆవిర్భావం నుండి దేశ స్వతంత్రం కోసం భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం సమర శీల పోరాటాలు నిర్వహించింది ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం బ్యాంకులు జాతీయకరణ భూ సంస్కరణ చట్టం జాతీయ ఉపాధి హామీ సమాచార హక్కు ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో క్రియాశీలక పాత్ర పోషించింది భారత కమ్యూనిస్టు పార్టీ దేశ సమైక్యత సమగ్రత సమానత్వం కోసం పోరాడుతున్నది ఈ తరుణంలో భారత కమ్యూనిస్టు పార్టీ నంద్యాల ద్వితీయ మహాసభలు డోన్ పట్టణంలో జరుగుతున్నవి కావున బనగానపల్లె ప్రాంతంలోని కార్మికులు ఉద్యోగులు మేధావులు వ్యాపారస్తులుఈ మహాసభలకు తమ యొక్క హార్దిక ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభలను జయప్రదం చేయగలరని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య పిలుపునిచ్చారు అనంతరం జిల్లా మహాసబల కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సభ్యులు సుబ్బారెడ్డి సిపిఐ మండల సమితి సభ్యులు మద్దిలేటి సుబ్రహ్మణ్యం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి ఏఐటీయూసీ నాయకులు రవి నాగ ఆంజనేయులు నాగార్జున రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని!

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఈనెల 8న పామర్రులో చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. రప్పా రప్పా అని చెప్పడం కాదు... రాత్రికి రాత్రి చేసేయాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో దుమారం రేగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆయన వ్యాఖ్యానించారని ఆరోపిస్తూ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. తనను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయనే ఆలోచనతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన విన్నపాన్ని తోసిపుచ్చిన హైకోర్టు తదుపరి విచారణను రేపటికి (జులై 22) వాయిదా వేసింది. ఈ క్రమంలో పేర్ని నాని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. పేర్ని నాని కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రేపటి హైకోర్టు విచారణ అనంతరం ఆయన వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





**నంద్యాల ప్రతినిధి:: జులై 21 (పల్లె వెలుగు)** రాష్ట్రవ్యాప్తంగా 9రోజుల నుండి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సమ్మె సమ్మె బాట పట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో నంద్యాల మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెను చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలను పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని మున్సిపల్ కార్మికులలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల పెంచాలని పలు న్యాయమైన డిమాండ్లను తీర్చాలని సమ్మె చేపట్టారు. సోమవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సమ్మె నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి తన మద్దతును తెలియజేశారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు పూర్తి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని వారి జీతభత్యాలను 26 వేల రూపాయల వరకు పెంచాలని కోరారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో కరోనా పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పక్షాన నిలిచారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంపద సృష్టించామని, ఆర్థిక పరిస్థితులకు ఎటువంటి ఇబ్బందులు లేదని చెబుతున్నారని, అటువంటి ఈ ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యొక్క డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదో చెప్పాలన్నారు. సమ్మె బాట పట్టిన కార్మికుల యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్మికులు ఎన్నడూ కూడా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రోడ్లపైకి వచ్చి సమ్మె చేసిన పరిస్థితులు లేవని, ఈ కూటమి ప్రభుత్వంలో కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలేక పోవడం వల్ల సమ్మె చేయాల్సి వచ్చిందని తెలుస్తుందన్నారు. కార్మికులకు 26 వేల జీతాన్ని ఇవ్వాలని ఆప్కాస్ రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని అలాగే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు చేయాలని ,వారి యొక్క సమస్యలన్నింటినీ పరిష్కరించి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైఎస్ఆర్సిపి నంద్యాలజిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నంద్యాలజిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పివి రమణ, కౌన్సిలర్స్ ఆరిఫ్, సాధిక్ భాష, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ నాయక్ , జలీల్ భాషా, పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల భవితకు సోపానాలు!...





## సాంఘిక సంక్షేమ వసతి గృహాలు!!..
## రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగ వయోవృద్ధులు, సచివాలయ, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
## పేదల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి
## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి::, జులై 21: (పల్లె వెలుగు)** పేద విద్యార్థుల భవితకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సోపానాలుగా నిలుస్తున్నాయని.. వసతి గృహం లోని బాలికలందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగ వయోవృద్ధులు, సచివాలయ, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన మంత్రివర్యులు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి స్థానిక గిరినాథ్ సెంటర్ లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహం 1%ు%2 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఎన్ని గదులు ఉన్నాయి, ఒక్కొక్క గదిలో ఎంతమంది బాలికలు ఉన్నారు, ఏయే తరగతి వారు వసతిగృహంలో ఉన్నారు, గదులన్నీ శుభ్రంగా ఉన్నాయా, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా, వంటగది, వంట పాత్రలు శుభ్రం చేసే ప్రదేశాలు, బాత్రూములు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా, లేదా, వాటి నిర్వహణ, ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న వేళలు, వసతి గృహ నిర్వాహకుల పనితీరు తదితర అంశాలలో వసతి గృహంలోని బాలికలను, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమాన్ని అందిపుచ్చుకొని పేద విద్యార్థులు ముఖ్యంగా బాలికలందరు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పేదల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను అర్హులైన పేద వినియోగం సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుకుంటూ వసతి గృహాల్లో ఉంటే ఎలాంటి ఖర్చులు లేకుండా నాణ్యమైన విద్య, భోజనంతో కూడిన సౌకర్యాలు లభిస్తాయన్నారు. అనంతరం వసతి గృహంలోని బాలికలతో కలిసి మంత్రివర్యులు, కలెక్టర్ భోజనం చేసి ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారులు, హాస్టల్ వార్డెన్స్, వసతి గృహ నిర్వాహకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 87 ఫిర్యాదులు.



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 87 ఫిర్యాదులు వచ్చాయి.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వారితో పాటు సీఐ లు పాల్గొన్నారు.

## గర్భధారణల మధ్య శాశ్వత, తాత్కాలిక పద్ధతుల ద్వారా అంతరం పాటించిన వారికి ప్రోత్సాహకాలు మంజూరు
## లక్కీ డిప్ ద్వారా ఎంపిక



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గర్భధారణల మధ్య తాత్కాలిక, శాశ్వత పద్ధతుల ద్వారా అంతరం పాటించిన వారికి వరల్డ్ పాపులేషన్ డే 2025 సందర్భంగా లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశామని, వీరికి రూ.5000 చొప్పున ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు... సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో వరల్డ్ పాపులేషన్ డే 2025 - లక్కీ డిప్ ను నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భధారణల మధ్య శాశ్వత, తాత్కాలిక పద్ధతుల ద్వారా అంతరం పాటించిన ఆదోని మున్సిపాలిటీ కి చెందిన శ్రీమతి ఆయేషా బేగం, శ్రీమతి బి. ఉమా, శ్రీమతి జి. మాదేవి, ఆలూరు మండలం, పెద్దుత్తూరు గ్రామానికి చెందిన శ్రీమతి మాలా మహేశ్వరి, కర్నూలు మున్సిపాలిటీ కి చెందిన శ్రీమతి సుజాత లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, వీరందరికీ రూ.5000 చొప్పున ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఎంహెచ్వో డా.శాంతి కళ తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు ఖరీఫ్ పంటల సాగుపై అవగాహన



**దొర్నిపాడు జూలై 21 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు వెలుగు కార్యాలయం నందు సోమవారం మండల వ్యవసాయ అధికారిని ప్రమీల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఏ,డి,ఏ చెన్నయ్య, ఏ,వో , వెంకటేశ్వర రెడ్డి,అధ్యక్షతన రైతులకు ఖరీఫ్ సీజన్లో సాగు చేసే పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రమీలతెలిపారు, ఈ సందర్భంగా ఏడీ ఏ చెన్నయ్య మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసే ముందు తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలన్నారు ఫలితాలఆధారంగా చేసుకుని పంటలు సాగుచేసుకోవాలన్నారు ఎరువులు ఏఏ మోతాదులలో ఉపయోగించాలి అనే విషయం తెలుసుకోవచ్చు అన్నారు యూరియా కొరత ఏర్పడడంతో రైతులు నానో ఏరియా ,నానో డిఏపి ఎరువులను ఉపయోగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దొర్నిపాడు మండల వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## శ్రీరంగాపురం గ్రామంలో దేవాలయ భూములకు కౌలు వేలం పాటలు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో దేవాలయం భూములకు కౌలు వేలంపాటలు సోమవారం నిర్వహించారు. ఈ వేలం పాటలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ గోపి , కార్యనిర్వహణ అధికారి రామాంజనేయ శర్మ, జూనియర్ అసిస్టెంట్ శివ ఆధ్వర్యంలో గ్రామంలోని ఈశ్వర, శ్రీరామ ,ఆంజనేయ, ఈశ్వరమ్మ, దేవాలయాలకు సంబంధించిన 19.99 ఎకరాల భూములకు కౌలు వేలం పాటలు నిర్వహించారు. ఇందుకుగాను గత ఏడాది రూ 2.96,000 లు రాగ ఈ ఏడాది రూ 3.42,000 లక్షలు వచ్చాయి. ఇందులో గత ఏడాది కంటే ఆదాయము రూ 46,000 వచ్చిందన్నారు. ఈ వేలం పాటలో గ్రామ నాయకులు నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, రమణ, పలువురు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా భూమా కిషోర్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం



**రుద్రవరం. పల్లె వెలుగు :** ఆళ్లగడ్డ వైఎస్ఆర్ సిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల ఆళ్లగడ్డ తాలూకా వైఎస్సార్ సీపీ నాయకులు గంధం భాస్కర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమా కిషోర్ రెడ్డి వైఎస్ఆర్ సిపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భూమా కిషోర్ రెడ్డిని ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో మరిన్ని పదవులు అలంకరించాలని, ఆయన ఆళ్ళగడ్డ తాలుకాలో తిరుగులేని నాయకునిగా ఎదగాలని ఆయన కోరారు.

# సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుధ్యం ఉండాలి

**పి 4 గ్రామ సభలు త్వరగా పూర్తి చేయాలి**

**కుక్క కాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలుష్యం నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి::, జూలై 21 :-(పల్లె వెలుగు) జిల్లాలోని సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుద్ధ్యం నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఎరువుల అందుబాటు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, పి 4 పథకం, వర్షాలు, తల్లికి వందనం, సూర్యఘర్, కుక్క కాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలుష్యం నివారణ, తదితర అంశాలలో అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు.

**సంక్షేమ గృహాలలో పారిశుధ్యం పక్కాగా ఉండాలి** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో పర్యటిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులతో కలిసి స్థానిక వసతి గృహాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి వసతి గృహాల్లో విద్యార్థినిలు పొందుతున్న సౌకర్యాలపై తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు వసతి గృహాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారని పేర్కొన్నారు. అదేవిధంగా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత జిల్లా అధికారులు వసతి గృహాల బాత్రూమ్స్, వ్యక్తిగత పారిశుద్ధ్యంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అక్రమ నిర్మాణాలకు ఉండకుండా చూడాలి జిల్లాలో ఎక్కడైనా ఏదేని శాఖకు సంబంధించి అక్రమ నిర్మాణాలు ఉంటే వాటిని తొలగించడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. వాటి నిర్మూలన సమయంలో శాంతి భద్రతలు, మతపరమైన సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం తగు ఆదేశాలు, మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఉన్నతాధికారులను సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**పి4 గ్రామ సభలు త్వరితగతిన పూర్తి చేయండి** పి4 బంగారు కుటుంబాలకు చేయూతకు సంబంధించి ఏ గ్రామంలో ఐతే మార్గదర్శులుగా నమోదై ఉంటారో వారి వివరాలు తప్పనిసరిగా మండల స్థాయి అధికారుల వద్ద ఉండాలన్నారు. అదే విధంగా వార్డుల వారీగా వారిని పిలిపించి సమావేశాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా స్పెషల్ ఆఫీసర్లు ఒక బంగారు కుటుంబాల ఇంటికి వెళ్లి పి4 యాప్ లో వారి వివరాలను నమోదు చేయాలన్నారు. పి4 గ్రామ సభలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 43,021 బంగారు కుటుంబాలుగా నమోదయ్యారని, ఇంకా అర్హులైన వారు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

**వర్షాల పట్ల అప్రమత్తత అవసరం** జిల్లాలో వాతావరణ శాఖ సూచనల మేరకు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఉన్న మట్టి గృహాలకు విఆర్ఓల ద్వారా నోటీసులు అందజేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాత్రిళ్లు ఎవ్వరూ సదరు మట్టి గృహాల్లో నిద్ర చేయకుండా విఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎక్కడైనా చెరువు కట్టలు బలహీనంగా ఉంటే వాటిని సరి చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. వర్ష కాలంలో కూడా నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అందుకు తగు నివారణ చర్యలు తీసుకోవాలని డిపిఓ, డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు.

**అర్హులైన లబ్ధిదారులకు తల్లికి వందనం అందేలా చూడాలి** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు కోసం తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. అర్హులైన వారికి సదరు నగదు జమ కావడం లేదని ప్రజా ప్రతినిధులు దగ్గరికి వెళ్లడం జరుగుతోందన్నారు. లేని భూమి ఉన్నట్టు, 4 వీలర్ ట్యాగ్, ఆదాయపు పన్ను కడుతున్నారనే కారణాల వల్ల జమ అవ్వలేదని దృష్టికి వస్తోందన్నారు. అందుకు తహశీల్దార్లు, ఆర్డీఓలు చర్యలు తీసుకోవడంతో పాటు సంబధిత పత్రాలను సచివాలయాల్లో అందజేసేలా ఆయా శాఖల అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా గ్రామాల్లో వెలుగులు నింపండి

పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా 26 మండలాలను 26 బ్యాంకులు లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయడానికి ముందుకు వచ్చాయన్నారు. సదరు లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించి పని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కుక్క కాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలుష్యం నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులతో పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీవోలు, ఎస్డీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డివిజన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి... ప్రిన్సిపల్ నాగేశ్వరరావు.





రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఈ రోజు ఉదయం భారతి ప్రకృతి సమాధాన సంఘటన (బి,పి,ఎస్ ఎస్ ట్రీ ప్లాంటేషన్ గ్రూప్ ) సహాయ సహకారంతో వాసవి రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు శివమ్మ ఆద్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్, పీ డీ శ్రీనివాసులు సమక్షంలో స్కూల్ మరియు హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇందులో భాగంగా ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. అధ్యక్షురాలు శివమ్మ మాట్లాడుతూ భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో

ప్రతీ ఒక్కరూ భాగస్వా ములు కావాలని కోరారు. మన అందరం కలిసి సమిష్టిగా మొక్కలు నాటడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే మా ఎన్.జి.ఓ సంస్థ ద్వారా చాల మొక్కలను నాటడం ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 160 మొక్కలు నాటినట్లు తెలిపారు. జులై, ఆగస్టు మాసాల్లో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ఈ రెండు నెలల్లో వివిధ శాఖకు కేటాయించిన లక్ష్యాలను సాధించేలా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.అందరి అలోచన బాగున్నా, ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని చెప్పారు. నాటిన ప్రతీ మొక్కను బాధ్యతగా సంరక్షించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రజినీ దేవి, నాజియ మున్నిస, గౌషియ,, రఫీ, పాపయ్య, నాగరాజు,లక్ష్మి, లలిత,జ్యోతీ ప్రియా , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

**రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి::, జూలై, 21(పల్లె వెలుగు) :- ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపకుండా.. మెరుగైన రీతిలో నాణ్యతగా పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నాణ్యతతో మెరుగైన రీతిలో పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.




**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

1. రుద్రవరం మండలం, చిన్న కంబళూరు గ్రామం వాస్తవ్యులైన ఎన్.సుధాకర్ వికలాంగుడు సర్వే నంబర్ 270/2 విస్తీర్ణంలో 3 ఎకరాల పొలమును కొందరు నకిలీ పట్టాలతో ఆక్రమించారని సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2. గోస్పాడు మండలం జిల్లెల గ్రామ వాస్తవ్యులైన తులసిశ్వర్ రెడ్డి తన పట్టా భూమిని ఫ్రీహోల్డ్ నుండి తొలగించాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**గ్రామీణ విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని డి ఎస్ ఎఫ్ డిమాండ్.**

**సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన డి.ఎస్.ఎఫ్ నాయకులు.**

ఆదోని పల్లె వెలుగు జూలై 21 ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, వినోద్, మురళి మాట్లాడుతూ ఆదోని చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. విద్యార్థుల నుండి పాసులు కట్టించుకొని సమయానికి విద్యార్థులకు విద్యార్థి బస్సు రాకపోవడంతో చాలా గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించకపోతే గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు చిన్న డానిల్ అరవింద్ రాముడు కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# భారత గైనకాలజీ వైద్య నిపుణుల సంఘం నంద్యాల శాఖ ప్రారంభం

**వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ**

**శాఖ ప్రారంభించిన మాజీ రాష్ట్ర గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మాణిక్యరావు**

**మహిళా వైద్యులు తమ సేవా కార్యక్రమాలు మరింత ముమ్మరం చేయాలి: ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**




నంద్యాల ప్రతినిధి:: జులై 21 (పల్లె వెలుగు) ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్యుల జాతీయ సమాఖ్య కు అనుబంధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్యుల సొసైటీలో భాగంగా నంద్యాల శాఖ ను మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు,ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ మాణిక్యరావు ప్రారంభించారు. నూతన అధ్యక్షురాలుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ చిత్తలూరి నాగమణి అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ వసుధ రాణి, కోశాధికారి డాక్టర్ పెసల సునీత ల నిర్వహణలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మాణిక్యరావుతో పాటు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కర్నూలు వైద్య కళాశాల గైనకాలజీ శాఖాధిపతి డాక్టర్ సావిత్రి, నంద్యాల వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓ.లలిత, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,మాజీ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు అతిధులుగా పాల్గొని ప్రసంగించారు.జ్యోతి ప్రజ్వలన చేసి శాఖను ప్రారంభించిన తర్వాత డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ గైనకాలజీ వైద్య నిపుణుల జాతీయ సమాఖ్యలో దేశంలో 345 శాఖలలో 45 వేల మంది గైనకాలజీ నిపుణులు సభ్యులుగా ఉన్నారని,ఇంతవరకు నంద్యాల ప్రసూతి,స్త్రీ వ్యాధి వైద్యులు కర్నూలు జిల్లా శాఖలో సభ్యులుగా ఉన్నారని, నంద్యాల జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో, దాదాపు 100 మంది స్త్రీ వ్యాధి వైద్యులు నంద్యాలలో ఉండడంతో నంద్యాల ప్రత్యేక శాఖను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ శాఖ ద్వారా వారి వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకునే వైద్య సదస్సులు నిర్వహించుకోవడంతోపాటు కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని ఆ గ్రామాల్లోని మహిళలు అందరికీ అవసరమైన పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ రాణి మాట్లాడుతూ తమ సంఘం ద్వారా ఆధునిక వైద్య విధానాలపై వైద్యులకు సదస్సులు నిర్వహించి తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదం చేస్తామన్నారు. సామాజిక సేవలు కొనసాగిస్తామన్నారు.డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ గెలివి సహదేవుడు మాట్లాడుతూ సామాజిక సేవలు గతం నుంచి కూడా నంద్యాల మహిళా వైద్యులు చేస్తున్నారని,వాటిని మరింత విస్తృతం చేయాలని కోరారు. అదే సమయంలో ఐఎంఏ మాతృ సంస్థని బలోపేతం చేయాలని కోరారు. డాక్టర్ సావిత్రి, డాక్టర్ లలిత మాట్లాడుతూ సంఘం సభ్యుల సంఖ్యను పెంచుకుని ఐక్యతతో బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను నంద్యాల గైనకాలజీ వైద్య నిపుణులు జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్య నిపుణుల జాతీయ సమాఖ్య నంద్యాల శాఖ నూతన కార్యవర్గం:లిఅధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, కార్యదర్శిగా డాక్టర్ వసుధ రాణి, కోశాధికారిగా డాక్టర్ మద్ది సునీత,సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ నాగరేఖ, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ హిందూమతి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ నెట్ల శిల్ప, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ శివ జ్యోతి ,డాక్టర్ జి.అనూష, డాక్టర్ రాధిక, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ రజినీ, డాక్టర్ తనుజ లను ఏకగ్రీవంగా



## డనాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు



ఆదోని పల్లె వెలుగు జూలై 21 ఆదోని మండల పరిధిలోని దాణాపురం గ్రామంలో మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్, మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక నేతలతో కలిసి పాల్గొని ప్రజలతో సమావేశమై కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమాపతి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ పథకాల గురించి ప్రజలకు వివరణ మన ప్రభుత్వం పారదర్శక, జవాబుదారీతనం గల పాలన అందించడానికి కట్టుబడి ఉంది ప్రజల సమస్యలను నేరుగా వినడం,వాటిని పరిష్కరించడం ద్వారా సుపరిపాలన సాధ్యమవుతుంది రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన, మహిళల సాధికారత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రంగస్వామి నాయుడు, రామస్వామి,సి ఆర్ రాఘవేంద్ర,రంగన్న,శంకర్, తిమ్మప్ప, నీలకంఠప్ప, అంజి, అల్తాఫ్,శాలిక బేగం,వీరేష్,మా భాష,తిరుమల్,విరుపాక్షి,జెసి బంగారయ్య,శ్రీరామ్,రమేష్,మల్లికార్జున, అంజి,శేషన్న,ఓంకార్, సోమేశ్ పాల్గొనడం జరిగింది.



# శ్రీశైలం మల్లన్న ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ



**వరుసగా సెలవులు రావడంతో స్వామి అమ్మవార్ల కు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భారీగా వచ్చిన భక్తులు ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర,దర్శనానికి క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి 2 గంట సమయం పడుతుంది**

పల్లె వెలుగు శ్రీశైలం... నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం ముక్కంటి మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది వరుసగా సెలవులు పైగా సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైన రోజు కావడంతో స్వామి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భారీగా తరలి వచ్చిన భక్తులు క్షేత్రమంత భక్తజనంతో సందడి వాతావరణం నెలకొంది భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 2 గంట సమయం పడుతుంది మరోపక్క భక్తులు రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారలో ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చన నిలుపుదల చేసిన అధికారులు,సామాన్య భక్తులకు ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర, దర్శనానికి క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు,ఆన్లైన్లో విఐపి బ్రేక్ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు మూడు విడతలుగా ఉదయం 7:30 కు మధ్యాహ్నం ర2.30 కు రాత్రి 9 గంటలకు మాత్రమే(%దీ=జూాఖ%) స్పర్శ దర్శనానికి అనుమతిస్తున్న అధికారులు,భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు



దర్శనార్థమై క్యూలైన్లు,కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం,బిస్కెట్స్ మంచినీరు అందిస్తున్నామని దేవస్థానం అధికారులు తెలిపారు.........



# మా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు..





**రాష్ట్ర మంత్రి టి.జి భరత్ శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని కోస్ట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రజలను కలిసి ఏడాదిలో చేసిన మంచి పనులు వివరించిన మంత్రి టి.జి భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తమ ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని కోస్ట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుడిది ఈశ్వర్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళలతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ఇదే సమయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టి.. ఏడాదిలో చేసిన మంచిని వివరిస్తున్నామన్నారు. కోస్ట గ్రామంలో ప్రజల వద్దకు వెళు తుంటే ఘనంగా స్వాగతం చెబుతున్నారన్నారు. ప్రజల స్పందన చూస్తుంటే తమ పాలనలో ఎంత హ్యాపీగాఉన్నారో స్పష్టంగా తెలుస్తోందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే అన్ని శాఖల్లో కలిపి రాష్ట్రానికి తొమ్మిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. ఐదేళ్లలో భారీగా పెట్టుబడులు వస్తాయన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు అధికారంలో ఉండాలన్నారు. అప్పుడే ఏపీ దేశంలోనే బెస్ట్ స్టేట్ అవుతుందన్నారు. ప్రజలకు చేసిన మంచి చెప్పడమే కాకుండా తమను ఆశీర్వదించాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే నడికుడిత ఈశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు వెళుతుందన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కలిశెట్టి సూర్యనారాయణ, లంక శ్యామలారావు, జగన్నాథం నాయుడు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన గంగ ప్రధాన కాలువ





**తెలుగంగ రిజర్వాయర్ నీరు తగ్గింపు ఆందోళనలో రైతాంగం**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 21 : మోత్కూరు వెలుగోడు మండలం మోత్కూరు దాటిన తర్వాత చిన్న దేవులాపురం గ్రామానికి సమీపంలో ఉన్న తెలుగు గంగ ప్రధాన కాలువ కోతకు గురైంది. కాలువ కోతకు గురైన విషయం తెలిసిన వెంటనే తెలుగు గంగ రిజర్వాయర్ ప్రధాన కాలువకు నీటి సరఫరాను తగ్గించివేశారు. కాలువలో ఒకసారిగా నీటి ప్రవాహం ఆగిపోవడంతో రైతాంగం ఆందోళన చెందారు. తెలుగంగ కాలువలో నీటి ప్రవాహము ఉన్నఫలంగా ఆగిపోవడంతో రైతులలో ఆందోళన అధికమైపోయింది. రైతులతో పాటు ప్రజలు సైతం కాలువ కోతకు గురి అయింది అన్న విషయం తెలిసి భయభ్రాంతులకు గురయ్యారు చుట్టుపక్కల గ్రామాల అందరికీ రైతులు చరవాణిల ద్వారా ఫోన్లు చేసి కాలువలో నీటి ప్రవాహం ఎందుకు ఆగిపోయిందని రైతులు ఆరా తీస్తూ ఆందోళనలో గడిపారు. గంగ కాలువ కోతకు గురైన విషయాన్ని తెలుగంగ అధికారులు ఆలస్యంగా గుర్తించారు. తెలుగు గంగ ప్రధాన కాల్వ వద్ద లైనింగ్ సరిగా లేకపోవడంతో కాలువ కట్ట కోతకు గురైంది. తెలుగు గంగ అధికారులు తర్వాత తాపీగా వచ్చి మరమ్మతులు చేసే పనులకు పూనుకున్నారు. ప్రోక్ లైనర్ ను తెప్పించి కాలువ కోతకు గురైన ప్రాంతంలో పూడ్చివేసేందుకు యుద్ధ ప్రాతి పదికన చర్యలు చేపట్టారు. పనులు ప్రారంభించిన కొద్దిసేపటికే ప్రోక్ లైనర్ మొ రాయించడంతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయలేకపోయారు. కాలువ కోతకు గురైన విషయాన్ని పలువురు అధికారుల దృష్టికి తీసుకొని పోగా తమకు తెలియదని ఒక అధికారి సమాధానము ఇవ్వడం విచిత్రంగా ఉంది. వెలుగోడు మండలం మోత్కూరు చెరువుకు గంగ ప్రధాన కాలువ నుండి ఈ మంగళేటి కాల ద్వారా నీరు నింపుతారని తెలుస్తోంది. కాలువ వద్ద లైనింగ్ పనులను పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం నిర్లక్ష్యంగా వహించడం వల్లే కాలువ కోతకు గురైందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయి వ్యవసాయ పనులు ముమ్మరంగా చేసుకునే సమయంలో మంగలేటి కాలువ కోతకు గురి అయిన విషయాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# వీరేంద్ర సింహారెడ్డి ఇచ్చిన ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల నియోజకవర్గ గోస్పాడు సొసైటీ చైర్మన్ గా వీరేంద్ర సింహారెడ్డి ఎన్నికైన సందర్భంగా స్థానిక 16 వార్డు ఎస్బిఐ కాలనీలో ఉన్న వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వీరేంద్ర సింహారెడ్డి విధేయుడుగా ఉంటున్నాడని, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నాడని అలాగే పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని అదే విధంగా వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలియజేశారు.



# శ్రీశైలం డ్యామ్ కు కొనసాగుతున్న వరద



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్..... నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద శ్రీశైలం ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 63వేల 270 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 39 వేల 105 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉధృతి కొనసాగుతుండటంతో శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 1 లక్ష 02 వేల 375 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 67 వేల 551 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.40 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 206.9734 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది....

## తెలుగు గంగ కాలవలో పడ్డ దుప్పిని కాపాడిన రైతులు..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె- బసవాపురం గ్రామాల శివారులోని తెలుగు గంగ ప్రధాన కాలువలో అడవి దుప్పి నీటిలో కొట్టుకుపోతూ కనిపించింది. సోమవారం దప్పిక తీర్చుకునేందుకు కోసం కాలువలోకి దిగి అదుపుతప్పి నీటి ప్రవాహానికి కొట్టుకుపోతోంది. గట్టుపైకి చేరలేక పోయింది. ఈ ఘటనను గమనించిన కొందరు రైతులు, స్థానికులు అటవీ సిబ్బందికి తెలియజేయడంతో పాటు, దానిని తాళ్లతో కాపాడి బయటకు తీసుకువచ్చారు. వెంటనే అటవీ శాఖ సిబ్బందికి అప్పగించారు. దుప్పి కాలువ గట్టు పైకి ఎక్కేందుకు కోసం ప్రయత్నించి స్వల్ప గాయాలు కావడంతో, అటవీశాఖ చలమా రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో,ప్రధమ చికిత్స అనంతరం చుక్కల దుప్పిని పచ్చర్ల సమీపంలోని అడవి ప్రాంతంలో వదిలిపెట్టినట్లు అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీనివాసరెడ్డి .



పల్లె వెలుగు నంద్యాల. డిజిపి హెడ్ క్వార్టర్ నుండి సాధారణ బదిలీలలో భాగంగా నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా బదిలీ అయిన పి. శ్రీనివాసరెడ్డి నేడు నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ నందు గల స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) నందు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## కొప్పర్తి గ్రామపంచాయతీ లోని జగనన్న కాలనీ లో మౌలిక వసతులు కల్పించాలనికలెక్టరేట్ వద్ద ఆర్ఎంపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**ఆర్ఎంపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య డిమాండ్**

కడప ఇంచార్జ్ జులై 21 పల్లె వెలుగు సోమవారం కడప కలెక్టరేట్ వద్ద రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా( ఆర్ఎంపిఐ) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఆర్ఎంపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య మాట్లాడుతూ కొప్పర్తి జగనన్న కాలనీలలో మౌలిక వసతులే న వీధిలైట్లు తాగునీరు రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు గత ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ఇండ్లు లేని పేదలందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో కడప నగరం కార్పొరేషన్ పరిధిలో కొప్పర్తి జగనన్న లేఅవుట్లో దాదాపుగా ఆరువేల ఇండ్లను ఇవ్వడం జరిగింది దాదాపుగా నాలుగు వేలు ఇండ్లు పూర్తయినాయి అప్పో సప్పో చేసుకొని ప్రైవేటు వడ్డీ వారి దగ్గర మూడు రూపాయలు నాలుగు రూపాయలు వడ్డీలకు తెచ్చుకొని ఇల్లు పూర్తి చేసుకున్న ఇంట్లో ఉండడానికి మౌలిక వసతులు లేక తాగునీరు తెచ్చుకోవాలంటే ఐదారు కిలోమీటర్లు పోయి తెచ్చు కోవలసిన పరిస్థితి వచ్చిందని వారు ఈ సందర్భంగా వాపోయారు అక్కడ బోర్లు ఉన్నా కూడా బోర్లను ఉపయోగించుకునే దానికి లేకుండా విద్యుత్ కనెక్షన్లు పైప్ లైన్ లను తొలగించి ఎక్కడ పడితే అక్కడ పడవేశారు అని అన్నారు వీధిలైట్లు ఉన్నాయిగానీ నిరుపయోగంగా ఉన్నాయి వాటికి కనెక్షన్లను తొలగించారని వారు వాపోయారు రాత్రిపూట అయితే అరణ్యంలో ఉన్నట్లు ఉంటుంది అని చుట్టూ పొలాలు అడవి జంతువులు పాములు తేళ్లు ఎక్కడ వస్తాయనీ భయభ్రాంతులకు గురవుతూ బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు ఇప్పటికే కొంతమంది జీవనం కొనసాగిస్తున్నారని వారు తెలిపారు మంచి నీళ్లని కోసం రెండు రోజుల ఒక వాటర్ ట్యాంక్ తెచ్చుకోవాలంటే 400 రూపాయలు వెచ్చించాలి ఈ భారాన్ని భరించలేక ఈ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు వర్షము వస్తే ఈ రోడ్డు లో నడవడం ఆటోలో బైకు గాని పోవాలి అంటే చాలా కష్టం అవుతుంది కాలనీ ని పరిశీలించి మాకు న్యాయం చేయండి గ్రామ ప్రజలు కోరుతున్నారని వారు తెలియచేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్కడ నివసిస్తున్న ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పిపించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీ లలో నివసిస్తున్న ప్రజలకు మెయిన్ రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్ళాలి అంటే చీకటి పడితే దారిలో ఏముంటాయో తెలియక వారి బాధలు ఎవరికి చెప్పుకోలేక లబోదిభోమంటూ రోడ్డు లేక ఎటువంటి రవాణా సౌకర్యం లేక చాలా అవస్థలు పడుతూ ఉంటే అటు కార్పొరేషన్ అధికారులు ఇటు రెవెన్యూ యంత్రాంగం పట్టినట్లు చూస్తూ ఉండడం చాలా హాస్యాస్పదం.ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి వారికి రవాణా సౌకర్యం మరియు మెయిన్ రోడ్డు నుండి జగనన్న కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు జగనన్న కాలనీలో నివసించే ప్రజలందరినీ ఏకం చేసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిఐ జిల్లా కార్యదర్శి కొడవవటికంటి నాగరాజు, అప్ప జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి భాస్కర్ మరియు కడప నగర నాయకులు శ్రీనివాసులు,రమేష్, సుబ్బరాయుడు , మల్లారెడ్డి, రవి, లక్ష్మీదేవి, నాగ మునెమ్మ, రమాదేవి, కాలనీవాసులు పాల్గొన్నారు



# గిరిజనులకు రుణాలు మంజూరు చేయండి.

### ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ .

పల్లె వెలుగు నంద్యాల. ఆశ్రమ పాఠశాల వర్కర్లకు వేతనాలు చెల్లించాలని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ ల్యాండ్ సమస్యలను సత్వరమే పరిష్కరించండి అంటూ, పలు సమస్యలపై కర్నూలు గిరిజన సంక్షేమ శాఖ అధికారిని కలిసి జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, ప్రకాశం జిల్లా కార్యదర్శి రాము నాయక్ విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అట్టడుగునా నివసిస్తున్న గిరిజనులకు ఎటువంటి బ్యాంక్ లింక్ తో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో డి టి డబ్ల్యూ కొండయ్య ని రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తన సంఘ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలకు సంబంధించిన అంశాలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎక్కువ శాతం గిరిజనులు నివసిస్తున్నారని, ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోక ఆమడ దూరంలో ఉన్నారని, ఉపాధి లేక, ఉద్యోగం లేక, వ్యాపారం లేక అలమట్టిస్తున్నారని గుర్తు చేశారు. ఎటువంటి బ్యాంకు తో సంబంధం లేకుండా ఎస్టీ కార్పొరేషన్ ట్రైకర్ ద్వారా రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పనకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు అయ్యాయని, అందులో భాగంగానే ఎస్టీలకు కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో పోడు వ్యవసాయ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా వర్కర్లుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు సరైన సమయంలో జీతాలు చెల్లించడం లేదన్నారు. ప్రతి నెల వేతనాలు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాల, కళాశాల బాలికల, బాలురు వసతి గృహాల్లో భవనాలు శిథిలవస్థకు చేరాయని, భారీ వర్షం పడినప్పుడల్లా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అరకుర వసతులతో విద్యార్థిని విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మరమ్మత్తులు చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించి టెండర్లకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో చాలా చోట్ల ఇదే సమస్యతో విద్యార్థులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి పాఠశాలకు వెళ్లి శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలనీ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ కార్యదర్శి రవి నాయక్, ప్రకాశం జిల్లా కార్యదర్శి రాము నాయక్, ఆలూరు తాండవాసులు పాల్గొన్నారు.




# మహానందిలో మరుగు దొడ్డి వద్ద అక్కడి సిబ్బంది చేతివాటం..

### దేవాదాయ శాఖ మంత్రి ఆదేశాలు బేఖాతారు.

### ఉచితం ..అనుచితం..దేవస్థానం వారి చేతివాటమా.?..




మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో ఇటీవల రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వచ్చిన సమయంలో భక్తులకు ఉచిత మరుగుదొడ్డి అవకాశం కల్పించాలని ఆలయ అధికారులకు ఆదేశించారు.దీంతో ఆ అవకాశాన్ని భక్తులకు కల్పించారు. ఉచితం పేరుతో అన్చితంగా ప్రవర్తించటం దేవస్థానం అధికారులకు సరైనటువంటి విధానం కాదని భక్తులు ఆరోపిస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఇచ్చిన ఉత్తర్వులను పది రోజులకే మాఫీ చేయడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. మరుగు దొడ్డి బోర్డుపై ఉచితం అని రాసిన దానిపై స్టిక్కర్ అంటించి టెండర్ దారుల వలే మరుగుదొడ్డి వద్ద కుర్చీలు వేసుకొని ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేయడం పలు విమర్శలకు దారితీస్తుంది. ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటల నుండి 8 గంటల వరకు అలాగే సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు అనధికార వ్యక్తి కూర్చి వేసుకుని రూ.10 నుంచి రూ.20 రూపాయల వరకు వసూలు చేయడం చర్చనీయాంశంగా మారింది. మరుగుదొడ్డి బోర్డుపై ఉచితం అనే పదంపై స్టిక్కర్ అంటించడం పలు అనుమానాలకు తావిస్తుందని భక్తులు తెలిపారు.ఉచిత మరుగుదొడ్డి అనే పదంపై స్టిక్కర్లు అంటించి భక్తుల నుంచి డబ్బులు వసూలు చేయడం విడ్డూరంగా ఉందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారులు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం మోసం చేస్తుంది..





### మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.

మహానంది, పల్లె వెలుగు రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. అదేవిధంగా తమ్మడపల్లె గ్రామంలో బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న సుపరిపాలన లేదు రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందన్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు చెప్పినవి కాక అదనంగా పథకాలు అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు, యువతకు అన్ని వర్గాల ప్రజలకు మోసం చేస్తున్నారన్నారు.సూపర్ సిక్స్ పథకాలు అంతా మోసమని అందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి తీరా గెలిచాక హామీలను మరిచారని, ప్రజలకు మోసపూరిత హామీలు గానే మిగిలాయని అన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. వైసిపి ప్రభుత్వం లోనే గాజులపల్లి గ్రామ అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామంలో ప్రజలు నిర్మించుకునే ఇంటి బేస్ మఠానికి మట్టి కోసం ఎమ్మార్వో , వీఆర్వో, సర్వేర్లు, పోలీసుల చుట్టూ వారి దయ దక్షిణాల కోసం తిరగాల్సి వస్తుందని, ఇలాంటి దరిద్రమైన పాలన ఎక్కడ లేదన్నారు. సుపరిపాలన తొలి ఏడాది అంటా అని, అన్ని మోసపు అడుగులని ఎక్కడ చూసినా మోసమే అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భూమేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ చంటి, వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, గజ్జ పెద్దపకీరయ్య, పుల్లయ్య యాదవ్, వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, కాలువలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య గారు



ప్రొద్దుటూరు జూలై 21 పల్లె వెలుగు ప్రొద్దుటూరు నియోజవర్గ పరిధిలోని విరాట్ నగర్ నందు రోడ్లు బాగలేక ప్రజలు వాహన రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని నేడు స్థానిక ప్రదేశాలకు అధికారులతో కలసి వెళ్లి రోడ్లు, డ్రైనేజి కాలువలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య గారు పంచాయితీ సెక్రెటరీ రామకృష్ణ గారు, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీరు భరత్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, కుళాయిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, డి.పుల్లయ్య, డీలర్ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

తరగతులు నిర్వహించని బి. ఎడ్, లా కళాశాల పై చర్యలు తీసుకోవాలి...

# కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం



### వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్

### సి బెళగల్ మండలంలో వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

### ‘బాబు షూరిటీ మోసం గ్యారంటీ’ కార్యక్రమంపై దిశానిర్దేశం

సి బెలగల్ పల్లె వెలుగు జూలై 21 సీఎం చంద్రబాబు నాయుడు ఏడాది కాలంలో చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం అని వైయస్సార్సీపి కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆదిమూలపు సతీష్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మండల స్థాయి అరాచక పాలన సాగిస్తోందని, సుపరిపాలన అంటూ డ్రామాలు ఆడుతోందని వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ విమర్శించారు. ‘బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ’ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మోసాలను, అక్రమ కేసులు, భూ ఆక్రమణలను ఇంటింటికి వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కోడుమూరు నియోజకవర్గంలోని సి బెళగల్ మండల వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం డాక్టర్ ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ‘బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ’ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు సతీష్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నా రాజకీయ గురువు మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సేవ చేయాలని రాజకీయ వచ్చానని వారి వెంటనే ఉంటూ కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. గతంలో జరిగిన విధంగా కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారికి న్యాయం జరిగే విధంగా నేను ముందుంటానని ఆయన అన్నారు. ఇప్పుడు పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకొని మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి చేయాల్సిన అన్ని పనులు వారికి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పుడు కూటమి ప్రస్తుత ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడే పరిస్థితిలో లేదని, ‘రెడ్‌బుక్ రాజ్యాంగం’ నడుస్తోందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం కూడా పూర్తి చేయలేదన్నారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమానికి ఖర్చు చేసిందని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు లేవని, వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పథకాలను తాము చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, మాటలకు గ్యారెంటీ లేదని, చంద్రబాబు నాయుడు మోసగాడని అన్నారు. కూటమి పాలనలో చోటు చేసుకున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడు తీసుకోవాలన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస రెడ్డి, పాండు రంగన్న, దస్తగిరి, లోకేష్, ఇమ్మనియేలు, మంత్రాలయం, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గోవిందా రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు, జిల్లా అనుబంధాల నాయకులు నాగేశ్వర రెడ్డి, ఎస్ ఎం భాష, తులసిరెడ్డి,నరసింహారెడ్డి, పులి రాజు, కోడుమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు, డాక్టర్ వింగ్ అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్ హారోన్, వాలంటరీ విభాగం అధ్యక్షులు మల్లికార్జున, శంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి,రామ చంద్రా రెడ్డి, రామాంజనేయులు, సి బెళగల్ మండలఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, ఆర్ టి ఐ విభాగం అధ్యక్షులు నాగేష్, మహానంది , సురేష్, శేఖర్, శాంతి రాజు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులతో కమిటీ వేస్తామన్నారు, కాలయాపన చేస్తున్నారు...

**రెండు రోజుల్లోగా కమిటీ వేసి చర్యలు తీసుకోకపోతే వందలమంది విద్యార్థులతో ఛలో వైవియు కు పిలుపు....**

**బి. ఎడ్, లా కళాశాలకు భవనాలు, అధ్యాపకులు లేకుండా ఎలా ఆఫిలియేషన్ ప్రక్రియ మొదలెడతారు...**

**వర్సిటీ అధికారుల చర్యలవలన బి. ఎడ్, లా విద్య భ్రష్టుపడుతుంది...**

**తక్షణమే కమిటీ వేసి చర్యలు తీసుకోవాలి, లేకుంటే ఆందోళనలు...**

**వర్సిటీ అధికారులను కలిసిన ఆర్. ఎస్. ఎఫ్ నాయకులు**

**ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్**

కడప ఇన్చార్జ్ జూలై 21 పల్లె వెలుగు యోగివేమన విశ్వ విద్యాలయం పరిధి లోని బి. ఎడ్, లా కళాశాలలో భవనాలు, అధ్యాపకులు లేకున్న వాటి పై రెండు రోజుల్లోగా కమిటీ వేసి చర్యలు తీసుకోకపోతే ఛలో యోగి వేమన యూనివర్సిటీ కి పిలుపునిస్తామని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. సోమవారం వైవియు పరిపాలన భవనం లో రిజిస్ట్రార్ పద్మ గారిని, సిడిసి డీన్ రఘుబాబు గారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారల క్రితం బిఎడ్, లా పరీక్షల సందర్భంగా ఆర్. ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించకుండా పరీక్షలు ఎలా నిర్వహిస్తారాణి ఆందోళన చేయడం జరిగింది. దానికి స్పందించన వర్సిటీ అధికారులు కమిటీ వేసి ఆయా కళాశాలను తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ గత శనివారం ఇంచార్జ్ విసి అల్లం శ్రీనివాసరావు గారు కళాశాల యాజమాన్యల సమావేశం లో కుట్రపూరితంగా ఆఫిలియేషన్ చేయడానికి సిద్ధమాయ్యరన్నారు... ఎడ్, లా కళాశాలకు తరగతి గదులు, అధ్యాపకులు, లైబ్రరీ, కనీసం కాలేజీ పేరు బోర్డు లేకుండా, ఒక రూమ్ లో అడ్మిషన్స్ చేస్తున్న వారికి ఎలా అఫిలియేషన్ ఇస్తారాణి ప్రశ్నించారు. గతంలో వర్సిటీ అధికారులు చెప్పినట్లుగానే కమిటీ ని రెండు రోజుల్లోగా వేసి ఆయా కళాశాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆర్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఛల్లో వైవియు కు పిలుపునిచ్చి పరిపాలన భవనాన్ని వందలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు....



# తెలుగుదేశం పార్టీకి కష్టపడిన వాళ్లకే పదవులు ఇస్తా,





## ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సహకార బ్యాంకు చైర్మన్ గా ధర్మపురం గోపాల్ ప్రమాణ స్వీకారం

**నందవరం పల్లె వెలుగు జూలై 21** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం వ్యవసాయ సహకార బ్యాంకు చైర్మన్ గా టిడిపి నాయకులు ధర్మపురం గోపాల్,డైరెక్టర్ లుగా దేవల భీమశేఖర్,నాగలదిన్నె మహేష్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ధర్మపురం గోపాల్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులకు సొసైటీ తరఫున మ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.చైర్మన్ అవకాశాన్ని కలిగించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడారు.సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ రైతులకు న్యాయం జరిగాలా పనిచేయాలని తెలిపారు.మండలంలో యూరియా కొరత ఉంది అని వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.రైతులకు సరఫరా యూరియా పుష్కలంగా ఉందని తెలిపారు.రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని సూచించారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు ,నాగరాజ్ గౌడ్,చిన్న రాముడు,ఖాసీంవలి,వెంకటరామిరెడ్డి,ముగితి ఈరన్న గౌడ్, రైస్ మిల్ నారాయణరెడ్డి..మాట్లాడారు. చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన గోపాలకు వారు శుభాకాంక్షలు తెలిపారు.రైతులు యూరియాను పంటకు సరిపడే విధంగా వాడాలని సూచించారు. యూరియా దొరకదన్న అపోహతో అధిక మోతాదులో యూరియ పంటకు వేసి పంటను నాశనం చేసుకోవద్దని తెలిపారు.గత చాలా సంవత్సరాలగా సొసైటీని ఒక వర్గానికి చెందిన కుటుంబం పరిపాలించిందని దానికి నాంది పలుకుతూ టిడిపి వ్యక్తులకు కేటాయించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.ముగితి గ్రామం నుండి నాగలదిన్నె గ్రామం వరకు రోడ్డు దుర్భరంగా ఉంది చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ రోడ్డు విస్తరించడానికి ప్రభుత్వ అధినేతలకు తెలియజేయాలని ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఆయన పులిచింత గ్రామంలో బండే గురుస్వామి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా బిసి సెల్ అధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కే ,మల్లయ్య ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు ,టిడిపి నాయకురాలు పుష్పావతి, రాయచోటి రామకృష్ణారెడ్డి, ముగతి భార్గవ్ యాదవ్, కొండారెడ్డి,నాగలాదీన్నే నాయకులు ఈరన్న,ఉరుకుందు,యన్ ఏ మునఫ్,జకతి మునఫ్,శేషాద్రి తిమ్మప్ప,పెద్దకొత్తిలి శేషాద్రి,కైరవాడి వీరేష్,సత్యరెడ్డి,సోమల గూడూర్ చంద్రశేఖర్, హాలహర్వి నాయకులు ఎర్రన్న,దావీదు, నాగరాజు,మణి తదితరులు పాల్గొన్నారు.





## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర్ రెడ్డి



**నందవరం పల్లె వెలుగు జూలై 21** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం పూలచింత గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం కూటమి ఏడాది పాలనా విజయాలను వివరించి పథకాలు, కార్యక్రమాలపై వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాశీం వలి, సహకార సంఘం అధ్యక్షులు ధర్మపురం గోపాల్, పూల చింత సర్పంచ్ బండే గురు స్వామి , గ్రామ అధ్యక్షులు వలి, బంగారు , గడ్డంబజారి, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ప్రభుత్వంపై మీ దీవెనలు ఉండాలి : మంత్రి పొంగులేటి



**భూపాలపల్లి జూలై 21 పల్లె వెలుగు ప్రతినిధి**: రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం పై ప్రజల దీవెనలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని నూతన మండలం గోరి కొత్తపల్లి మండలంలో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు తో కలిసి పర్యటించారు. ముందుగా గోరి కొత్తపల్లికి చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే జీఎస్ఆర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పుష్పగుచ్చం ఇచ్చి ఘనస్వాగతం పలికారు.ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి అనంతరం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబుతో కలిసి ప్రారంభించారు. నూతన పోలీస్ స్టేషన్ ఎస్ఐగా దివ్యశ్రీ బాధ్యతలు స్వీకరించగా, వారిని ఆశీర్వదించారు. అనంతరం స్థానిక హైస్కూల్ గ్రౌండ్ లో జరిగిన పబ్లిక్ మీటింగ్ లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నూతన మండలానికి రావడంతో వర్షం పడటం శుభసూచకమన్నారు. స్థానిక ఎమ్మెల్యేను గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించినట్లే రానున్న ఎన్నికల్లో ఇందిరమ్మ ప్రభుత్వానికి మీ దీవెలు ఉండాలని కోరారు.అనంతరం ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ%ొ% గండ్ర సత్యనారాయణ రావు నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని ప్రతి పనిలో వారికి మంత్రులము పూర్తిగా సహకారం అందిస్తామని తెలిపారు. భారీగా వర్షం పడటంతో బహిరంగ సభను త్వరగానే ముగించారు.ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న జర్నలిస్టులు

## భూపాలపల్లి లో నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో..



**భూపాలపల్లి జూలై 21 పల్లె వెలుగు ప్రతినిధి** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కాకతీయ ప్రెస్ క్లబ్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సెంటర్ లో ప్లకార్డ్ తో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశరు. నేడు జిల్లాలో కొనసాగుతున్న ముగ్గురు మంత్రుల పర్యటనను బహిష్కరించి నిరసన తెలిపారు. జర్నలిస్టుల పై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# గురుకుల,సాంఘిక సంక్షేమ హాస్టళ్లు సమస్యలను పరిష్కరించాలి

## పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉమ్మడి జిల్లాలో గురుకులాలు మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లు లో సమస్యలు పరిష్కారించాలిని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయులు కి పిడిఎసు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, డీఏసు స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శరత్ కుమార్ వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర మంత్రి వర్యులు నంద్యాల జిల్లాలో సాంఘిక సంక్షేమ రివ్యూ మీటింగ్ వచ్చిన సందర్భంగా ఆయనకు తెలియజేయడం జరిగింది.ఉమ్మడి జిల్లాలో కొన్ని చోట్ల గురుకులలో మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లులో భవనాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో నిత్యం వలసల ప్రాంతం ఇక్కడ విద్యార్థులను చదివించడానికి తల్లిదండ్రులు ఎన్నో అవస్థలు పడుతున్నారు ఇక్కడ మాత్రం సీట్లు దొరకడం లేదు సీట్లు సంఖ్య పెంచాలి అన్నారు. అలాగే కొన్ని చోట్ల గురుకులలో ఉపాధ్యాయుల కొరత ఉంది , ప్రహరీ గోడ లేకపోవడం వలన విద్యార్థులు బయటికి వెళుతున్నారు.హాస్టళ్లు అయితే అద్దె భవనాల్లో కొనసాగుతుంది అన్నారు హాస్టళ్లు విద్యార్థులకు మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభి, నవీన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల

## ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి.



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 21** రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని పరమానదొడ్డి, బనావాసి, గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%్గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెకఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ఖీు% నాగేష్,గిడ్డయ్య, %ఖ% కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేసిన బిట్స్ కాలేజీ యాజమాన్యం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 21** ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేసిన బిట్స్ కాలేజీ యాజమాన్యం అభినందనీయమని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం బిట్స్ కాలేజీ లో చదువుచున్న విద్యార్థిని వెన్నెల బెంగుళూరులోని స్టవ్ క్రాఫ్ట్ కంపెనీలో ఇంటర్నిషిప్ కు చేరడం జరిగింది. కంపెనీ విధుల్లో వున్న వెన్నెల అకస్మాత్తుగా ప్రమాదానికి గురై తన కుడి చేతి యొక్క మూడు వేళ్ళు కట్ అయ్యాయి. బిట్స్ కాలేజీ యాజమాన్యం ఇంటర్నిషిప్ కు పంపే విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోలేదని ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెల తల్లిదండ్రులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక, %వీ్రాూ%, జైభీమ్ ఆర్మీ లు కలసి చిన్నటేకూర్ నందు గల బిట్స్ కాలేజీ ముందు 15.7.2025 వ తేదీన ధర్నా చేపట్టారు. ధర్నా అనంతరం కాలేజీ యాజమాన్యం మహిళా ఐక్య వేదిక, %వీ్రాూ%, జైభీమ్ ఆర్మీ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేస్తామని తెలిపారు. సంఘాల డిమాండ్ల ప్రకారం 1. విద్యార్థిని వెన్నెలకు 7,50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామని, 2. విద్యార్థిని వెన్నెలకు ఇంటర్నిషిప్ కు వెళ్ళిన కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని 3. విద్యార్థిని వెన్నెలకు సర్జరీ చేయించి చికిత్స ఖర్చు బిట్స్ కాలేజీ యాజమాన్యం పెట్టుకుంటామని 4. బిట్స్ కాలేజీ లో చదువు పూర్తి చేసేవరకు విద్యార్థిని వెన్నెల నుండి ఏలాంటి ఫీజులు వసూలు చేయమని ఒప్పందం. పై డిమాండ్లు అన్నింటిని ఒప్పుకుని ఈ దినం మొదటి దఫాలుగా 2,50,000 రూపాయల చెక్కును వెన్నెల కు అందించిన బిట్స్ కాలేజీ యాజమాన్యం. విద్యార్థిని వెన్నెల ప్రమాద సంఘటన పట్ల సానుకూలంగా స్పందించిన బిట్స్ కాలేజీ యాజమాన్యం వారికి ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక అభినందనలు తెలిపారు.



# ఉరి మేకుల నిరసన కార్యక్రమం నిర్వహించిన జేఏస్ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు

**తలకొండపల్లి జూలై 21 పల్లె వెలుగు దినపత్రిక** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో 396వ రోజు పూర్తి చేసుకున్న గట్టుఇప్పలపల్లి మండల రిలే నిరాహార దీక్షలు ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం అవుతున్నాం అన్న జేఏసీ . గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం చేయాలని 396వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు %మీాజ% గా గతం లో ఉన్నప్పుడు దీక్షలు చేస్తున్న సమయం లో నేను మండలం చేపిస్తా అనీ హామీ ఇచ్చి నిమ్మరసం ఇచ్చి 1 వ, 2వ దశ రిలే నిరాహార దీక్షలు విరమింప చేయించారు , మళ్లీ ఎమ్మెల్యే ఎలక్షన్ ప్రచారం లో నేను ఎమ్మెల్యే అయితే మండలం చేస్తా అనీ చెప్పారు కాబట్టి మా గ్రామాన్ని మండలం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి , 3000 వేళ ఓటర్లు, 7000జనాభా, 6000 రెవెన్యూ ల్యాండ్, 9 గిరిజన తండాలు,కలిగి ఉన్న మా గ్రామాన్ని మండలం చేయాలి మండలానికి మద్దతు తెలుపుతున్న 10 గ్రామపంచాయతీలతో మండలం చేయాలి. రంగారెడ్డి జిల్లాకు,నాగర్, కర్నూల్ జిల్లాకు, మహబూబ్నగర్ జిల్లాకు, మూడు జిల్లాలకు బార్డర్లో ఉన్న మా గట్టు ఇప్పలపల్లి గ్రామానికి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు రావడం లేదు, విద్య ,వైద్యం, రవాణా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటుకు గురి అవుతున్నాం, కాబట్టి మా గ్రామం మండలమైతే ఇవన్నీ రంగాల్లో మాకు అవకాశాలు దొరుకుతాయని ,మేము ముందంజలో ఉంటామనే ఆశతో మా గ్రామాన్ని మండలం చేయాలని ప్రజలు, గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు మా గ్రామాన్ని మండలం చేయకపోతే త్వరలో మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ ఆఫీసుల ముందు



నిరసన వ్యక్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాంత్వరలో వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్స్ బహిష్కరిస్తాం .మండలం అయ్యేవరకు పోరాటం ఆగదురిలే అర్ధనగ్న దీక్షలో 396వ రోజు,వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.%---

# బీసీల చైతన్యం కొరకై గ్రామబాట




**వెల్దండ జూలై 21 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలో పెద్దాపూర్ గ్రామం లో బీసీల చైతన్యం కొరకై గ్రామ బాట క్రమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క ప్రోగ్రాం కార్యక్రమంలో బ్రహ్మయ్య యాదగిరి. మరియు పెద్దాపూర్ బీసీ సంఘం నాయకులు దుగ్గాపురం యాదయ్య మల్లేష్ యాదవ్. నెంట గణేష్. నెంట శ్రీను. నెంట మహేష్ కుమార్ వరికుప్పల విజయ్. వరికుప్పల శివ. శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. 3 తారీకు బీసీల చైతన్యం కొర కు బీసీ సంఘం దిమ్మె ఏర్పాటు చేద్దామని నిర్ణయించారు

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ జూలై 21 (పల్లె వెలుగు దినపత్రిక)** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంనికి చెందిన రిటైర్డ్ టీచర్ గోసుల రాములు భార్య అనారోగ్యంతో మృతి చెందారు ఈరోజు దశదినకర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అంజయ్య యాదవ్ అనంతరం బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాకోబు తమ్ముడు కుమారుడు ఆసిఫ్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి మాజీ ఎంపీటీసీలు నిరంజన్ హనుమంతు నాయక్ లచ్చిరాం నాయక్, మాజీ వార్డ్ మెంబర్ జంగిలి ప్రసాద్ యువ నాయకులు పోలే అశోక్ జంగిలి ఆనంద్ గొరటి దశరథ్, జంగిలి ప్రవీణ్ ,బర్కం గణేష్, పిల్లి శ్రీను ముదిరాజ్ హనుమంతు నాయక్ గంగాధర్ ,బాలకృష్ణ అన్వర్ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం



**భూపాలపల్లి జూలై 21 పల్లె వెలుగు ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డలో నిర్మించిన నిర్మించిన రెండు పడకగదుల ఇండ్లను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించి మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను పూర్తిగా రాజకీయాలకు అతీతంగా మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.అనంతరం కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఆధునిక నూతన గ్రంథాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పాఠకులు, విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండబోతుందని తెలిపారు.



# యువతకు ఉపాధి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం :మంత్రి శ్రీధర్ బాబు

**భూపాలపల్లి జూలై 21 పల్లె వెలుగు ప్రతినిధి:** యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు.సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు.అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.





# కేసముద్రంలో మందిర అర్చక పురోహిత్ సమావేశం.



**కేసముద్రం, జులై 21(పల్లె వెలుగు** కేసముద్రం ప్రఖండ కేంద్రంలోని రామాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం మందిర అర్చక పురోహిత్ ప్రఖండ సమావేశం ప్రఖండ అధ్యక్షులు సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ పాల్గొని హిందూ సమాజంలో అర్చకులు, పురోహితుల పాత్ర, విశిష్టత, హిందూ సమాజాన్ని జాగృత పరచడంలో, హిందూ ధర్మ రక్షణలో అర్చక, పురోహితుల పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు పి.కృష్ణమోహన్, జిల్లా కార్యదర్శి మెరుగు నరేష్, జిల్లా సహ కార్యదర్శి దిలీప్, మానుకోట నగర అధ్యక్షులు కొమ్ము కేశవరావు, ప్రఖండ ఉపాధ్యక్షులు కరుణాకర్, ప్రఖండ పరిధిలోని వివిధ గ్రామాల అర్చకులు, పురోహితులు పాల్గొన్నారు. మందిర అర్చక పురోహిత్ కేసముద్రం ప్రఖండ టోలీ ప్రముఖ్:గుడి అనంత రాములు, సహ ప్రముఖ్:పుల్లెల విజయ భాస్కర శర్మ, సంపర్క్ ప్రముఖ్:బెజ్జంకి శరత్ చారీ, సేవా ప్రముఖ్:యశ్వంత్ చార్య, బ్రాహ్మణేతర పూజారి ఆరింధల ప్రభాకరా చారి, ప్రశిక్షణా ప్రముఖ్:గాంతి వెంకటరెడ్డి, మందిర అర్చక పురోహిత్ జిల్లా టోలీలో బ్రాహ్మణ పూజారి ప్రముఖ్ గా గంప శ్రావణ్ కుమార్ లను నియమించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకుల కోసం దరఖాస్తులకు ఆహ్వానం.




**కేసముద్రం, జులై 21(పల్లె వెలుగు** కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు ఖాళీగా ఉన్న సబ్జెక్టుల్లో అతిథి అధ్యాపకులు నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఆంగ్లము, వాణిజ్యశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, రసాయన శాస్త్రం, గణితం, రాజనీతి శాస్త్రం, చరిత్ర, ఆర్థిక శాస్త్రం తదితర సబ్జెక్టులలో ఒక్కొక్క ఖాళీ కలదని, సంబంధిత సబ్జెక్టులో పీజీ కనీసం 55 శాతం మార్కులతో జనరల్, బిసి అభ్యర్థులు, 50 శాతం మార్కులతో ఎస్సీ, ఎస్టి అభ్యర్థులు అర్హత కలిగి ఉండాలన్నారు. ఎన్ఈటి, ఎస్ఎల్ఈటి, ఎస్ఇటి, పీహెచ్డీ అదనపు అర్హతలు కలిగిన అభ్యర్థులు 2025 జులై 23 వరకు దరఖాస్తులను అందజేయాలని, 2025 జూలై 24 న ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ లోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని ప్రిన్సిపల్ తెలిపారు. అదనపు అర్హతలు, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని, దరఖాస్తు దారులు దరఖాస్తు ఫారంతో పాటు అర్హత పత్రాలు నకళ్ళు ఒక జత ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేసముద్రం కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

# వృద్ధాప్య, వితంతు వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి.

## ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహారదీక్ష.

**కేసముద్రం, జులై 21పల్లె వెలుగు )**కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఒకటైన చేయూత పథకంలో భాగంగా కొత్త పెన్షన్లు, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐ(యు ), ఏఐసీటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పెన్షన్లు మంజూరు కాక మీసేవ సెంటర్లో వేలాది మంది దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని, పెన్షన్ లు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో లబ్ధిదారుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ప్రజా ఆందోళనలు నిర్మించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు)జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బోడ వీరన్న, నేరడ వీరస్వామి, నారబోయిన రాజు, నాగేంద్ర, బుచ్చమ్మ, పందుల ఎల్లమ్మ, వల్లందాస్ పుష్ప, వి ఊర్మిళ, కె పద్మ, వి భాగ్యలక్ష్మి, ఎస్ పూలమ్మ, జి.భూలక్ష్మి, బి అనసూర్య పాల్గొన్నారు.



# పుస్తక పటనం చాలా మంచిది కల్వకుర్తి సీఐ నాగార్జున



**కల్వకుర్తి జులై 21 (పల్లె వెలుగు దినపత్రిక)** పుస్తకాలు చదవడం వల్ల వ్యక్తిత్వ వికాసం, మెరుగైన భాషా నైపుణ్యాలు, జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత మెరుగుపడతాయని అలాగే, ఒత్తిడి తగ్గి, జ్ఞానం పెరుగుతుందని కల్వకుర్తి సీఐ నాగార్జున గారు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు నవతెలంగాణ దిన పత్రిక వారు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన షాప్ ను ఎస్ ఐ మాధవరెడ్డి తో కలిసి సందర్శించారు.పలు పుస్తకాలను చూశారు.ఈ కార్యక్రమంలో %ఖవూూ% జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శివ తదితరులు ఉన్నారు

# వృద్ధాప్య వికలాంగుల పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచాలి




**కల్వకుర్తి జులై 21 పల్లె వెలుగు దినపత్రిక:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణ కేంద్రంలో " వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లను' తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచాలని... ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చ%వీతీజూం% వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారితో కలిసి పాల్గొన్న బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు.

**కాంగ్రెస్ పార్టీ హామీ ప్రకారం...** వికలాంగులకు 6000/-, ఇతర చేయూత పెన్షన్ 4000/- తీవ్ర వైకల్యం (కండరాల క్షీణత) గలవారికి ఎ.పి. ప్రభుత్వం ఇచ్చినట్లుగా 15000/- దరఖాస్తు చేసుకొని పెండింగ్ లో ఉన్న పెన్షన్ల మంజూరు చేయాలని, మరియు స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్లతో పాటు మరియు ఇతర సమస్యలకై... సమావేశం నిర్వహించడం జరిగింది



